కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






సంపుటి :03, సంచిక :18 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం మే 01, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## కొత్త పార్టీ పెట్టడమా?..

# బీజేపీలో చేరడమా?

☛హరీష్ రావు అంతర్ మదనం...
☛పార్టీలో వివక్ష, అణచివేత ధోరణిపై తీవ్ర అసంతృప్తి ☛ట్రబుల్ షూటర్ హరీశ్ రావు అంతర్మథనం☛'హరీశ్ రావును టార్గెట్ చేసిన కేటీఆర్, కవిత☛అన్నాచెల్లెళ్ల వ్యవహారంపై రగులుతున్న హరీశ్
☛కుటుంబ పెద్ద కేసీఆర్ నుంచి కానరాని సాయం☛' సిద్దిపేట నుంచి హరీశ్ రావును వెళ్లగొట్టే ప్రయత్నాలు...! ?☛'పార్టీ కమిటీల్లోనూ చోటు దక్కుతుందో లేదోనన్న అనుమానాలు ☛'ఇప్పటికే రజతోత్సవ సభ ఫ్లెక్సీలలో కనిపించని హరీష్ ఫోటోలు☛పొమ్మనకుండానే పొగబెడుతున్నారా ?☛వరంగల్ సభలో ఎక్కడ హంగామా కనిపించని హరీష్ రావు
☛కెసిఆర్ మౌనంలో అంతర్యం ఏమిటి...!?

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి (ఏప్రిల్ 30) :గున్నాల అనిల్ రెడ్డి:** కాంగ్రెస్ ప్రభుత్వం పై 16 నెలల్లోనే ప్రజలలో వ్యతిరేకత మూట కట్టుకున్న ఈ తరుణంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్లో ఏర్పాటు చేసిన వారి బహిరంగ సభ ప్రజలలో ఉత్తేజాన్ని నింపుతుంది అనుకున్న తరుణంలో ఎక్కడ కూడా కేసీఆర్ తన చాణిక్యుని మాటలు పస లేని ప్రసంగం తో వచ్చిన కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. కెసిఆర్ ఏదో ప్రజలని ఆకట్టుకునే విధంగా ప్రసంగం ఉంటుంది అనుకున్నారు కానీ ఎక్కడ కనిపించలేదు. ప్రభుత్వంపై తుమ్మెత్తి పోయడం తప్ప.. దీనికి తోడురజతోత్సవం వేళ బీఆర్ఎస్ పార్టీ భారీ కుదుపునకు లోనయ్యే ఛాయలే ఎక్కువగా కనపడుతున్నాయి. కల్వకుంట్ల కుటుంబంలో నేతల మధ్య దూరం రోజురోజుకూ పెరుగుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నిట్టనిలువుగా చీలిపో యే విధంగా అడుగులు పడుతున్నాయన్న గుసగుసలు వినపడుతున్నాయి. పార్టీలో ట్రబుల్, షూటర్ గా పేరు ఉన్న హరీశ్ రావును టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేయడమే దీనికి కారణంగా తెలుస్తుంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కలిసి కట్టుగా చేస్తున్న కుట్రగా ప్రచారం జరుగుతోంది.పార్టీలో తనకు ఎదురవుతున్న వివక్ష, అణచివేత ధోరణిపై సిద్ది పేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రమైన అసం తృప్తితో ఉన్నారని తెలుస్తోంది. నానాటికీ తీసికట్టుగా ముగ్గురి మధ్య సంబంధాలు ఉన్నాయన్న గుసగుసలు పార్టీలో వినిపిస్తు న్నాయి. కేసీఆర్ కూడా ఈ వ్యవహారం లో చూసీ చూడన ట్టుగా ఉండడంతో ఈ గ్యాప్ మరింత పెరుగుతోందని, ఏకంగా పార్టీ నుంచి వెళ్లిపోయేందుకు హరీశ్ సిద్ధమయ్యారన్నది చర్చగా మారింది. ఇదిలా ఉంటే, హరీశ్ రావు అధా సిద్దిపేటను కూడా అన్నాచెల్లెళ్లు టార్గెట్ చేశారని సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా పక్కా ప్రణాళికతో ఉన్నారని తెలుస్తోంది. సిద్ధిపేటలో కవిత నిలబడనున్నారనేది వదంతులు వినవస్తున్నాయి.దీంతో కొత్తగా పార్టీ పెట్టడమా లేక బీజేపీలో చేరడమా అన్న ఆలోచనల్లో హరీశ్ ఉన్నారని విశ్వాసనీయ వర్గాల ధర తెలుస్తోంది. రజతోత్సవ సభ సందర్భంగా ఆయనను పక్కన పెట్టడం, చివరికి

వివరాలు 2లో



## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,30(తెలుగు వెలుగు):** తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత

వివరాలు 2లో

# సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

☛మృతులు కుటుంబాలకు సానుభూతి
☛2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
☛ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



**న్యూఢిల్లీ,30(తెలుగు వెలుగు):** సింహా చలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్మ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయ పడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆల య ప్రాంగణంలో గోడ కూలి..

వివరాలు 2లో

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

- టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ



**హైదరాబాద్,30(తెలుగు వెలుగు):** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం

వివరాలు 2లో

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

☛మళ్లీ మమ్మేలనే విలన్ అంటావా
☛ఏం చేస్తున్నామో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
☛కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్



**హైదరాబాద్,30(తెలుగు వెలుగు):** భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయ లేదన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన బసవే శ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడు దల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై

వివరాలు 2లో

## బసవేశ్వరుడి జయంతిలో సీఎం చిల్లర రాజకీయాలు..

- రేవంత్ రెడ్డిపై మండిపడ్డ హరీశ్‌రావు



**హైదరాబాద్,30(తెలుగు వెలుగు):** సీఎం రేవంత్ రెడ్డి ఎంత దిగజారాడంటే, బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నాడు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సమ సమాజ స్థాపన కోసం, జాతి, కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆ మహనీయుడి స్ఫూర్తిని ప్రజలకు చాటాలని, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని నాడు కేసీఆర్ నిర్ణయించారు. నేడు రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అడ్డగోలుగా రాజకీయాలు మాట్లాడిండు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.పదో తరగతి

వివరాలు 2లో

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

☛అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం☛న్యాక్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,30(తెలుగు వెలుగు):**ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.

వివరాలు 2లో



## ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి





## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

# సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికిగురిచేసిందని, మృతుల కుటుం బాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

# సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**



**హైదరాబాద్,ఏప్రిల్30(తెలుగు వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

# సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఉత్తర్వులను సవా ల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

# ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

**- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ**

**హైదరాబాద్,ఏప్రిల్30(తెలుగు వెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. క్వారీల్లో వినియోగించే బాంబుల ముడిసరకును ఈ పరిశ్రమలో తయారు చేస్తారు. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కొత్త పార్టీ పెట్టడమా?.. బీజేపీలో చేరడమా?

(మొదటి పేజీ తరువాయి)



అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఆయన ఫోటోలు లేకపోవడం,కేవలం కేసీఆర్, కేటీఆర్లో కనిపించడం కూడా వివాదానికి దారితీసినట్టుగా తెలుస్తోంది. అసలు హరీశ్ రావు ఫోటోలు ఏమయ్యాయని అభిమానుల్లో కూడా చర్చగా మారింది. ఇదిలా ఉంటే, పార్టీ కమిటీలలో కూడా చోటుదక్కుతుందా లేదా ప్రశ్నార్థకంగా మారింది. పొమ్మనకుండానే పొగబెట్టినట్టు కేటీఆర్, కవిత వ్యవహరిస్తున్నారని, ఆయన్ను పార్టీ నుంచి సాగనంపడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తు న్నారన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే హరీశ్ తన దారి తాను చూసుకోవడానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. కేటీఆర్ అహంకార ధోరణితో విసిగి వేసారారని, బయటకు కనిపించేంత సున్నిత మనస్తత్వం కేటీఆర్ కు లేదన్నది హరీశ్ అభిప్రాయమని పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

# బసవేశ్వరుడి జయంతిలో సీఎం చిల్లర రాజకీయాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నడు. పది గంటలకు విడుదల చేయాల్సిన ఫలితాలను, రెండు సార్లు సమయం మార్చి చివరకు రెండున్నరకు విడుదల చేసిండు. ఫలితాల కోసం ఎదురు చూసే పిల్లల జీవితాలతో వారం రోజులుగా తేదీలు మార్చి, టైమింగ్స్ మార్చి ఆడుకున్నరు. విద్యార్థులను ముందు పెట్టుకొని నీచంగ మాట్లాడి ముఖ్య మంత్రి స్థాయిని, హోదాను దిగజార్చిండు. అచ్చోసిన ఆంబోతు అంటడు, సమాధి అంటడు కనీసం సోయి లేకుండా మాట్లాడిండు. ఇదేనా విద్యార్థులకు నువ్వు చెప్పేది రేవంత్ రెడ్డి, నువ్వా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేది. రవీంద్రభారతిలో రాజకీయాలు మాట్లాడి దాని గౌరవాన్ని తగ్గించావు అని సీఎంపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు.విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్న ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడు.. రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్‌కు నిద్ర పట్టడం లేదు కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక ఈరోజు బయట కక్కిండు. కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేసిండు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అన్నట్లు కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణకు విలనే. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కల్పించిండు కేసీఆర్. కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్. అది ఇచ్చినోళ్ల గొప్పతనమా, సాధించినోళ్ల గొప్పతనమా? అని హరీశ్‌రావు సీఎంను ప్రశ్నించారు.

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం ఆగ్ర హించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచు కోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి మీరు తెలంగాణ ఇస్తే. ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరించందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళ న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె సరికాదు..ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్30(తెలుగు వెలుగు):** ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు



**హైదరాబాద్,ఏప్రిల్30(తెలుగు వెలుగు):** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# నందిగామలో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి



**నందిగామ :** నందిగామ మండలం కేంద్రంలో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా మండలం కేంద్రం లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బస్వం,నందిగామ మండల వీరశైవ సమాజం అధ్యక్షుడు మోముల శేఖరాప్ప, నర్సింహులు,కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి,థరూర్ సతీష్,లింగం, రాములు,రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



వాసవి వనిత క్లబ్ షాద్ నగర్ వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ బస్టాండ్ లో అక్షయ తృతీయ సందర్భంగా సామాజికవేత్త నీల రవీందర్ మజ్జిగ పంపిణీ సహకరించడం జరిగింది వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బస్టాండ్లో వేసవికాలంలో దాతల సహకారంతో చల్లటి నీరు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో షాద్ నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వ మాణిక్యం గుప్తా మరియు వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వ మధుప్రియ నీల ప్రవీణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడుతూ వేసే కాలంలో చల్లటి నీరు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని షాద్నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వమాణిక్యంను అభినందించడం జరిగింది..

# టెన్త్ ఫలితాల్లో మాంటిసోరి హైస్కూల్ విజయకేతనం

**- కొత్తూరు మండల టాపర్‌గా యు.కీర్తన 582/600 ఆర్.స్పందన 581/600 - ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ జాండగూడెం సుదర్శన్ గౌడ్**





**కొత్తూరు:** తెలంగాణ రాష్ట్ర టెన్త్ బోర్డు బుధవారం ప్రకటించిన ఫలితాలలో కొత్తూరు మాంటిసోరి హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మండల స్థాయి ర్యాంకులు సాధించి విజయభేరి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ జాండగూడెం సుదర్శన్ గౌడ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులు యు కీర్తన 600 మార్కులకు గాను 582 సాధించి పట్టణంలో టౌన్ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా ఆర్.స్పందన 581/600 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మార్కులు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు, అభినందనలు తెలియజేశారు.




# 10 ఫలితాలలో బ్రిలియంట్ స్కూల్ ప్రభంజనం

- **షాద్ నగర్ టౌన్ టాపర్ గా నిలిచిన హాసిని 582/600**
- **100% ఉత్తీర్ణతను సాధించిన బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్**




**షాద్ నగర్:** పదో తరగతి పరీక్ష ఫలితాలలో షాద్ నగర్ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. 100% ఉత్తీర్ణతను సాధించిన బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు టౌన్ టాపర్ గా కూడా నిలిచారనీ పాఠశాల ప్రిన్సిపల్ జే. థామస్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి టౌన్ టాపర్ గా నిలిచినందుకు పాఠశాల డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, ప్రణీత్ కుమార్ లు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి 10వ తరగతి ఫలితాలలో హాసిని 600 మార్పులకు గాను 582 మార్కులు సాధించి పట్టణంలో టౌన్ టాపర్ గా నిలిచారు. అదేవిధంగా నిషిత 579 మార్కులు, ప్రిన్సి 577, సాహితీ రెడ్డి 576, అక్షిత 576, ఇందుశ్రీ 572, అర్చన 571, కీర్తన 569, కౌశిక్ 567, తేజస్వి 563, శ్రావణి 561, భవ్యశ్రీ 560, అశ్విక రాజ్ 559, ఆర్ .హాసిని 556, వైష్ణవి 557, గీతిక 555, ప్రణవి 555, శ్రీ చరణ్ 551 తో పాటు చాలామంది విద్యార్థులు పెద్ద ఎత్తున మార్కులు సాధించి ప్రభజన సృష్టించాలని వారు తెలిపారు. మంచి ఫలితాలు సాధించినందుకు బ్రాండ్ హై స్కూల్ పాఠశాల అధ్యాపకులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

- **ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభోత్సవం**
- **ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
- **హాజరైన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మరియు మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు**





ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతగా ఉండాలంటే వ్యాయామాని వారి యొక్క దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని,వ్యాయామంతో ఆరోగ్యాని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు గ్రామంలో నూతనంగా వడ్డే యాదగిరి ఏర్పాటు చేసిన ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ని ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ జిల్లెల వెంకటరెడ్డి,పిఎసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ పిఎసీఎస్ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్ లు గోవింద్ అశోక్, జెట్ట కుమార్,సత్తయ్య,మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్ నాయకులు మెండెకృష్ణ,బండ మల్లేష్,సములయ్య,కొమ్ము వెంకటయ్య,భూపాల్, శ్రీశైలం,శ్రీను,రమేష్ గౌడ్ శివ చారి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వరుస విజయాలతో దూసుకుపోతున్న "కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్"

- **షాద్ నగర్ పదవ తరగతి ఫలితాల్లో విజయదుందుబి**
- **విద్యార్థి ఆయేషా భానుకు 578/600**
- **ఐశ్వర్యకు 573/ 600, శ్రావణికి 573/ 600**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలోని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ సంస్థ దూసుకుపోతుంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలో నాలుగో స్థానంలో నిలదొక్కుకున్నారు. పాఠశాల చెందిన ముగ్గురు విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్ సంయుక్త, పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ తెలిపారు. విద్యార్థి ఆయేషా భానుకు 578/600, ఐశ్వర్యకు 573/ 600, శ్రావణికి 573/ 600 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని వారు పేర్కొన్నారు. షాద్ నగర్ పట్టణంలో వరుస విజయాలతో దూసుకుపోతూ నంబర్ వన్ గా నిలిచినట్లు వారు తెలిపారు. పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.




# డాక్టర్ వెంకన్న బాబు చిన్న కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య

**షాద్ నగర్ :** షాద్ నగర్ డెంటల్ వైద్యుడు, జర్నలిస్ట్ డాక్టర్ కోమ్ము వెంకన్న బాబు చిన్న కుమారుడు డెంటల్ సర్జన్ డాక్టర్ మహర్షి బుధవారం ఆత్మహత్య చేసుకున్నారు. డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మూడవ కుమారుడైన డాక్టర్ మహర్షి బేగంపేటలోని ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాలు ఇతర అంశాల విషయంలో డాక్టర్ మహర్షి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. డాక్టర్ మహర్షి భార్య రజిత కూడా వైద్యురాలే. వారిద్దరిది ప్రేమ వివాహం. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇటీవల సొంత ఆసుపత్రి పెట్టుకోవాలన్న నిశ్చయంతో కొంత ప్రయత్నం చేసి మానసికంగా బాధపడినట్టు తెలుస్తుంది. ఈ విషయమై డాక్టర్ కొమ్ము వెంకన్న బాబును పలకరించగా ఆయన కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. డాక్టర్ మహర్షి అంత్యక్రియలు షాద్ నగర్ లో జరుగుతాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మిత్రులు డాక్టర్ వెంకన్న బాబును పరామర్శిస్తున్నారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని ఆయనను ఓదార్చుతున్నారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు కెపి, రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం తదితరులు ఈ సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. వెంకన్న బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సంగెంలో దౌర్జన్యం....!

- **సీసీ రోడ్డు నాదే అంటున్నారు**
- **కాలనీకి వెళ్లకుండా అడ్డుగా మట్టికుప్ప**
- **ఇబ్బందులు పడుతున్న 6 వ వార్డు సభ్యులు**
- **జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు**



సీసీ రోడ్డు వేసిన స్థలం నాది ... ఇక్కడ నుండి ఎవ్వరూ నడవద్దు. అంటూ రోడ్డుకు అడ్డంగా మట్టి కుప్ప వేశారు. 17 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు స్థలం తనదని, పాత సీసీ రోడ్డుపై కొత్తగా సీసీ రోడ్డు వేయకుండా అడ్డుకునీ స్థానికులను ఇబ్బందులకు గురిచేయడంతో ఆ గ్రామంలో జరుగుతున్న దౌర్జన్యం పై స్థానిక అధికారులతో పాటు, జిల్లా ఉన్నతాదికారులకు బాదితులు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కేశంపేట మండలం సంగెం గ్రామంలోని అరవ వార్డులో నివాసం ఉంటున్న కాలనీ వాసులు బుధవారం కేశంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలసి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. సంగెం గ్రామంలోని 6 వ వార్డులో దాదాపు 17 సంవత్సరాల క్రితం వేములనర్వ సంగెం గ్రామ ప్రధాన బీటి రోడ్డు నుండి కాలనీలోనికి వచ్చే విదంగా గ్రామ పంచాయితీ నుండి సిసి రోడ్డును వేయడం జరిగిందనీ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఆ సిసి రోడ్డు కాస్త కాలానుగుణంగా గుంతలమయం కావడంతో అదే స్థానంలో నూతనంగా మళ్లి కాలనీలో సిసి రోడ్డు వేసేందుకు ప్రతిపాదించారు. ఇందులో బాగంగానే పాడయిన సిసి రోడ్డును పూర్తిగా తీసివేసి రెండు నెలల క్రితం దాని పై కొత్త సిసి రోడ్డు వేస్తుండగా వేములనర్వ బిటి రోడ్డు సమీపానికి రాగానే గ్రామానికి చెందిన కందూరి మహేందర్ అనే వ్యక్తి వచ్చి అడ్డుకునీ రోడ్డు వేయకుండా దౌర్జన్యం చేశాడన్నారు. దీంతో అక్కడ సిసి వేయకుండా వదిలేశారు. ఇదిలా ఉంటే వారం రోజుల క్రితం ప్రధాన రోడ్డు నుండి కాలనీలోనికి వచ్చే ఎంట్రెన్స్ వద్ద కందూరి మహేందర్ దౌర్జన్యంగా పెద్ద మట్టి కుప్పను అడ్డంగా వేశాడు. ఇదేంటని ప్రశ్నిస్తే ఇది నా స్థలం అని అందరినీ బెదిరించి గొడవలకు దిగుతున్నాడనీ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో ఇప్పటికే గ్రామ పంచాయితీ కార్యదర్శికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా వారు నోటీసులు జారి చేశారు. అయినా మట్టి కుప్ప తొలిగించకుండా రోడ్డుకు అడ్డంగా గోడ కడతానని, కాలనీలోనికి ఎవ్వరినీ వెల్లకుండా చేస్తానని దౌర్జన్యం చేస్తున్నాడు. గ్రామ పంచాయితీ నిధుల ద్వారా 17 ఏళ్లకు ముందు సిసి రోడ్డు వేయగా ఆ రోడ్డు నాదే అని దౌర్జన్యం చేస్తూ మమ్ముల్ని నూ కాలనీలోనికి వెల్లకుండా ఇబ్బందులకు గురిచేసి గొడవలకు దిగుతున్న సదరు వ్యక్తపై చర్య తీసుకుని, రోడ్డుకు అడ్డుగా ఉన్న మట్టి తీయించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అభ్యాస్ హై స్కూల్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం..

- **100% ఉత్తీర్ణతను సాధించి తమ ప్రతిభను చాటుకున్న అభ్యాస్ హై స్కూల్ విద్యార్థులు..**

రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అబ్యాస్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలతో జిల్లాస్థాయితో పాటు... పట్టణ ర్యాంకులను సొంతం చేసుకున్నారు.. ఈ ఫలితాలలో మొత్తం 600 మార్కులకు గాను మా విద్యార్థులు ఈ క్రింది మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. 1. ఎం. సాహితి.. 561/6002. శ్రీ రవళి..547/6003. ప్రణీత్..542/6004. గౌరీ ప్రసన్న.. 540/6005. మహిమ..536/6006. నిఖిత..536/6007. కావ్య..531/6008. అక్షిత.. 511/6009. త్రిలోచన్..502/60010. రాకేష్..501/600 మార్కులు సాధించి పట్టణంలో తమ ప్రతిభను చాటారు.. పై మార్కులే కాకుండా మొత్తం 100% రిజల్ట్స్ సాధించి అభ్యాస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు... పై ఫలితాలు సాధించిన విద్యార్థులను.. అందుకు సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి అభినందించారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





**షాద్ నగర్:** షాద్ నగర్ నియోజకవర్గంలో ఈ రోజు జరిగిన పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు... వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఒగ్గు కిషోర్, సుధీర్, భిక్షపతి, జూపల్లి శంకర్, గుండు అశోక్, శీలం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కూకట్పల్లిలో గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన గృహప్రవేశ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో బిజెపి నాయకులు బాలు యాదవ్ దంపతుల నూతన గృహప్రవేశ వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లిని బాలు యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ దంపతులను వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించారు.

## దేశవ్యాప్త జనాభా లెక్కలు, కుల గణన పై కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**- ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు**
**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా**



ఢిల్లీలో శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశమై దేశంలో జనాభా లెక్కలు మరియు కుల గణన లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు మన ప్రియతమ ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలిపిన కక్కునూరు వెంకటేష్ గుప్తా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రంగా రెడ్డి దేశ ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న కులగణన జనాభా లెక్కలు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం అని దేశ ప్రజలు ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న కులగణన కు ఆమోదం చాలా మంచి నిర్ణయమని అన్నారు.

## కిషన్ నగర్ వేద పాఠశాలలో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

కిషన్ నగర్ వేద పాఠశాలలో మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన వేద పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అగ్గనూర్ బస్వం, సజ్జల కాశీనాద్ , సజ్జల శివ కుమార్, అర్చకులు సంగయ్య స్వామి, షాద్ నగర్ తాలూకా జంగమ సమాజం అధ్యక్షుడు మఠం రాచయ్య, గిరిజాపతి, రాజశేఖర్, మార్గం రాజేష్ కుమార్, గవ్వయ్య , శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## బసవేశ్వరుడు ఒక గొప్ప సామాజిక సంస్కర్త

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- షాద్ నగర్‌లో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు
- హాజరైన పట్టణ ప్రముఖులు, అధికారులు







**షాద్ నగర్ :** బసవేశ్వరుడు ఒక గొప్ప సామాజిక సంస్కర్త, తత్వవేత్త, కవి మరియు వీరశైవ మతానికి పునాది వేశాడనీ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" కొనియాడారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో స్థానిక వీర శైవ సమాజ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. వీరశైవ సమాజ అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ గౌరవాధ్యక్షుడు అగ్గనూర్ బస్వం, ప్రధాన కార్యదర్శి పట్వారి శ్రవణ్, సమాజ సభ్యులు వీరశైవులు ఇతర పార్టీల ప్రముఖులు అందే బాబయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, సీనియర్ జర్నలిస్టు లక్కాకుల కిరణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తదితరులు నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ.. ఆయన 12వ శతాబ్దంలో కర్ణాటకలో జన్మించి, కుల, మత, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడాడనీ బసవేశ్వరుడు గొప్ప వ్యక్తి అని చెప్పడానికి కొన్ని కారణాలు ఉన్నాయని వాటిని వివరించారు. సామాజిక సంస్కరణలలో భాగంగా బసవేశ్వరుడు కుల, మత, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడాడనీ, ఆయన కులాంతర వివాహాలను ప్రోత్సహించి, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడాడనీ కొనియాడారు. బసవేశ్వరుడు తత్వవేత్తగా, ఆయన వచనాలలో సమానత్వం, ప్రేమ, సహనం వంటి విలువలకు ప్రాముఖ్యత ఇచ్చాడనీ కవిగా బసవేశ్వరుడు కన్నడ భాషలో అనేక వచనాలు రాశాడనీ ఇవి ఆయన ఆలోచనా ధోరణిని మరియు సామాజిక అవగాహనను తెలియజేస్తాయన్నారు. వీరశైవ మత స్థాపకుడిగా బసవేశ్వరుడు శివభక్తిని , మత పరమైన స్వేచ్ఛను ప్రోత్సహించాడు, వీరశైవ మతాన్ని స్థాపించి, ఒక కొత్త రూపాన్ని ఇచ్చాడు. బసవేశ్వరుడు సామాజిక లోపాలపై ప్రతిఘటించారు. ఆ రోజుల్లో ఉన్న సాంఘిక, మతపరమైన దురాచారాలకువ్యతిరేకంగా పోరాడి, ప్రజలకు ఒక నూతన మార్గం చూపాడనీ ఎమ్మెల్యే శంకర్ వివరించారు..

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల దృష్టి సారించాలి: బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల దృష్టి సారించాలని శారీర దారుఢ్యానికి క్రీడలు అవసరమని అల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. డబ్ల్యు పీ సీ స్టేట్ ఓపెన్ చాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ కాంపిటీషన్ లో విజయం సాధించిన విద్యార్థులకు సతీష్ రావు మెమెంటోల్లు అందజేశారు. అల్విన్ కాలని డివిజన్ షంషీగూడ ఇంద్రహిల్స్ కు చెందిన స్నేహ విద్యా సంస్థలు, స్నేహ జిమ్ చైర్మన్ రాజు, డబ్ల్యుపీసీ చైర్మన్ రేఖ ఆధ్వర్యంలో శాలువా కప్పి విద్యార్థులను సన్మానించారు. ఇందులో ప్రధానంగా 82 కేజీల కేటగిరిలో అభి బన్నార్, 160 కేజీల డెడ్ లిఫ్ట్, 80 కేజీల బెంచ్ ప్రెస్, 67 కేజీల కేటగిరిలో రోహన్, 95 కేజీల డెట్ లిఫ్ట్, 150 కేజీలు విభాగంలో మొదటి బహుమతి సాధించారు. అలాగే 68 కేజీల కేటగిరిలో రవికుమార్, బెంచ్ ప్రెష్ 110 డెడ్ లిఫ్ట్, 180 కేజీలు విభాగంలో మొదటి బహుమతి, 50 కేజీల డెడ్ లిఫ్ట్ 95 కేజీల బెంచ్ ప్రెస్ 42.5 కేజీలు భాగంలో అఖిల్, స్నేహ జిమ్ నుంచి 85 కేజీల విభాగంలో డెడ్ లిఫ్ట్ రాజు మొదటి బహుమతి సాధించారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు ర్యాకల రవికుమార్ ఔదార్యం

**- ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ. 50వేల సహాయం**



చౌదరిగూడెం మండలం, రావిర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని వీరసముద్రం గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయంనకు రూ.50 వేల సహాయం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ర్యాకల రవికుమార్. ఇతను గతంలో ఈ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 2010 నుండి 2022 వరకు 12 సంవత్సరాలు ఏకోపాధ్యాయుడిగా సేవలు అందించి ప్రస్తుతం శంషాబాద్ మండలం నర్కు?డ గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న కాలంలో కేవలం విద్యా బోధనే కాకుండా గ్రామం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడ లేకున్నా కూడా దేవాలయం కోసం గ్రామస్తులు కోరగానే గ్రామం పైన ఉన్న అనుబంధంతో హైదరాబాద్ నుండి గ్రామానికి విచ్చేసి 50,000 రూపాయలు ఇవ్వడం జరిగింది అని గ్రామస్తులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు గోధుమరాసి నర్సిములు, జానంపేట యాదయ్య, గోధుమరాసి యాదయ్య, జానంపేట గోపాల్,జానంపేట కృష్ణయ్య, రాసుమల్ల నర్సిములు, జానంపేట మల్లేష్, తోకల శ్రీను ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రవి గారికి మరియు వారి తండ్రి ర్యాకల శివరాజ్ ను ఘనంగా సన్మానం చేసి ధన్యవాదములు తెలియచేయడం జరిగింది.



## అల్లాపూర్‌లో ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు...

- ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేసిన బండి రమేష్ సత్యం శ్రీరంగం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ పేస్ 2లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముత్యాల పోచమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో గత మూడు రోజులుగా వేద బ్రాహ్మణులు హోమాలు, వివిధ క్రతువులు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజపుత్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం మేధావులు, విద్యావేత్తలు చేస్తున్న కృషి ప్రశంసనీయం... వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం మేధావులను విద్యావంతులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సత్కరించారు. ముందుగా కూకట్పల్లిలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ పట్ల బీజేపీ నిబద్ధతను వ్యక్తపరుస్తూ సమసమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ సత్యాన్ని ఆవిష్కరిస్తూ సమాజంలోని రుగ్మతలను ఎదుర్కొంటూ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేస్తున్న మేధావులను విద్యావంతులను అభినందించారు. ఈ సందర్భంగా లాడే జయపాల్ (డీన్ – ఆర్%ఉ%డి కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) కొమ్ము సత్తయ్య ( వ్యాపారవేత్త ) పోతరాజు హేమలత (మహిళా సమైక్య అధ్యక్షురాలు) సింగరి శిల్పా (న్యాయవాది) బి.శరత్ (న్యాయవాది) లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం దయార్ గూడలో జరిగే నిరంతర నిత్యమాల కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జ్ఞాన జ్యోతిని వెలిగించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు,జిల్లా నాయకులు జక్కుల వినయ్, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి,చెరుకు మహేష్, ఈరంటి సాయి కుమార్,సంతోష్ గుప్తా,రమణ రెడ్డి, దుర్గేశ్వర్ రావు,శేఖర్,రామ కృష్ణ చారి, అంబేద్కర్ సంఘం సభ్యులు,బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యఘర్ యోజన యూనిట్ ఏర్పాటుతో విద్యుత్ ఆదా

**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని ఎంపిడివో కొవ్వూరి నరేంద్ర రెడ్డి,ఏపిఓ అరుణ, డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి తెలిపారు.బుధవారం పెదపూడి ఐకెపి వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ద్వారా మహిళలకు అయితే వారి స్త్రీ ధనము నుండి తక్కువ వడ్డీకి వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించే అవకాశం కల్పించడం జరిగిందని అదేవిధంగా అదేవిధంగా పూర్తిస్థాయిలో బ్యాంకు రుణాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో కే నరేంద్ర రెడ్డి, ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ ఇంధన వనరులు దుర్వినియోగం చేయడం వల్ల భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. సోలార్ ప్యానెల్ వన్ సోలార్ ప్యానెల్ వలన ఎంతో ఉపయోగం కలుగుతుందని, మండల కార్యాలయానికి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక కిలోవాట్ కి 100 నుండి120 యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందని, విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడమే కాకుండా తిరిగి ప్రభుత్వానికి విద్యుత్ అమ్ముకోవచ్చని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఇ,ఎఇలు కృష్ణమూర్తి,వీర వెంకట సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో
# తెలిసినవాడే నాయకుడు

- షాద్ నగర్ బిఆర్ఎస్ లో నాయకుల అనుచరుల మధ్య అంతర్మధనం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలపై "వార్" చేసేది ఎవరు..?
- అంజయ్య మౌనం పై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకులు
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఏమైంది? అంటూ మరికొందరి ప్రశ్నలు





**షాద్ నగర్:** "సచ్చిన చాప కైనా విలువ ఉంది మరి నీకు ఉందా"..? అంటూ ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఓ పోస్టు తెగ వైరల్ అవుతుంది.. మరి ఇప్పుడు అదేవిధంగా రాజకీయాలకు అన్వయించుకుంటే ఇదే డైలాగ్ గుర్తుకు వస్తుంది. ప్రస్తుతం షాద్ నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుల అనుచరుల మధ్య "సోషల్ వార్" జరుగుతుంది. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీఎన్. నవీన్ కుమార్ రెడ్డి అనుచరులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాజకీయ వ్యాఖ్యలపై మీరు స్పందించండి అంటే, కాదు మీరు స్పందించండి అంటూ అనుచరుల మధ్య తగువు నెలకొంది. మా నాయకుడు మాజీ ఎమ్మెల్యే కదా? మీ నాయకుడు పవర్ లో ఉన్నాడు ఆయన ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించవచ్చు కదా అని కొందరు అంటుంటే.. మరికొందరు మీవాడు ఎమ్మెల్సీగా గెలిచాడు కదా? ఆయన ఖండించవచ్చు కదా అని మరికొందరు అంటున్నారు. **అసలు కారణం ఏమిటంటే..?** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇటీవల కెసిఆర్ వరంగల్ సభ పై విరుచుకుపడుతూ అనేక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ ముఖ్య ప్రసంగానికి ఎమ్మెల్యే శంకర్ రెండుసార్లు మీడియా ద్వారా కౌంటర్ ఇచ్చారు. కెసిఆర్ తాగుబోతు, కేటీఆర్ డ్రగ్ రాజా, కవిత లిక్కర్ రాణి, హరీష్ రావు అగ్గిపెట్టె మచ్చ అనే వ్యాఖ్యలతో ఎద్దేవా చేస్తూ రాజకీయ విమర్శలు ప్రతిపక్ష నాయకులకు ఎమ్మెల్యే సంధించారు. అయితే దీనిపై స్థానిక బిఆర్ఎస్ నాయకుడు రాజా వరప్రసాద్ మీడియా సమావేశం పెట్టి స్పందించారు. అధికార పార్టీ నాయకులకు ఎమ్మెల్యే శంకర్ కు ఎదురు విమర్శలు చేశారు. ఆ తరువాత మరి కొందరు నాయకులు ప్రతి విమర్శలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కౌంటర్ ఇవ్వగానే అధికార పార్టీ నాయకులు తిరిగి ప్రతిపక్ష నాయకులను కౌంటర్ ఎటాక్ చేశారు. ఇక్కడే బిఆర్ఎస్ నాయకులకు చిర్రెత్తుకొస్తుంది.తాము కౌంటర్ చేస్తే అధికార పార్టీ నాయకులు ఎదురు కౌంటర్ వేస్తున్నారని దీనిపై ముఖ్య నాయకుడు పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎందుకు మాట్లాడడం లేదని కొందుర్గు ఉమ్మడి మండలాల నాయకుడు రామకృష్ణ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియా పరంగా ఆయన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ప్రశ్నల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని మౌనం వీడాలని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య ను రామకృష్ణ ప్రశ్నించడంతో ఇదేం పద్ధతి అని కొందరు మాట్లాడుతుంటే మరికొందరు నిజమే కదా అని అంటున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి బాధ్యత లేదా? ఆయన ప్రశ్నించారా? అని మరో వర్గం అడుగుతుంది. **సచ్చిన చాప కైనా రేటు ఉంది..** సచ్చిన చాపకైనా రేటు ఉంది మరి మీకు లేదా? అంటూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య అనుచరులు మరి కొంతమంది కామెంట్లు పెడుతున్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అనుచరులు కొందరు ఈ వివాదాన్ని సోషల్ మీడియాలో ప్రచారం కావాలని చేస్తున్నారని ఎమ్మెల్యే శంకర్ పై అంజయ్య విమర్శనాస్త్రాలు చేయాలనే విధంగా ఒత్తిడి తెస్తూ రాజకీయ ప్రాపగండ చేస్తున్నారన్న నిర్ణయానికి వచ్చారు. దీంతో అంజయ్య వర్గం కార్యకర్తలు మాత్రం సచ్చిన చాప కైనా రేటు ఉంది మరి మీకు లేదా? అనే అర్థం వచ్చేటట్టు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఏమైంది కేసీఆర్ ను తిడుతుంటే ఊరుకుంటారా? సొంత నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్ తిడితే బాధ్యత గల ఒక ఎమ్మెల్సీగా నవీన్ కుమార్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదు అన్నది ఎదురు ప్రశ్న..! పవర్ లో ఉన్న నాయకులు ప్రజా ప్రతినిధి ఎందుకు మాట్లాడడం లేదని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ ఎందుకు విమర్శించడం లేదని వారి అనుచరులు దుమ్మెత్తిపోస్తున్నారు. మొత్తానికి వరంగల్ సభ బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత పోరును తెరమీదకు తెచ్చినట్లు అయ్యింది. అధికార పార్టీ ఎమ్మెల్యేను మీరు విమర్శించండి లేదా మీరు విమర్శించండి అంటూ ఇరువు వర్గాల నాయకుల అనుచరులు సోషల్ మీడియాలో "వార్" మొదలుపెట్టారు. మరికొందరైతే రాజకీయ విమర్శలకు తగిన సమయంలో స్పందించాలని ముఖ్య నాయకులు స్పందిస్తే రాజకీయంగా కార్యకర్తలకు ఇబ్బందులు తలెత్తకూడదన్న అంశాలను కూలంకుశంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరు రెచ్చగొట్టినా రెచ్చగొట్టక పోయినా సరైన సమయంలో అధికార పార్టీ నాయకులకు ఎమ్మెల్యే శంకర్ కు గట్టి సమాధానం చెప్పాల్సి ఉంటుందని, అర్థం పర్థం లేకుండా విమర్శలు చేసినంత మాత్రాన ప్రజల్లో పల్చనైపోకూడదని భావిస్తున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీ నాయకులు మాట్లాడడం సహజం.. ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవడం సహజం.. అంతమాత్రాన పరువు పోయినట్టు కాదు వాళ్లను ఎదుర్కోనట్టు కాదు అని ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసినోడే తెలివైన నాయకుడు అని మరికొందరు అంటున్నారు. అందులో మరి అంజయ్య యాదవ్ లాంటి రాజకీయ పరిపక్వత చెందిన నాయకుడు బేసిక్ గా ఆయన సౌమ్యుడిగానే పేరు ఉంది. చూడాలి వివాదం ఇంకా ఎక్కడికి దారితీస్తుందో..?

# భూభారతి చట్టం.. ప్రతి భూ సమస్యకు పరిష్కార మార్గం

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ నారాయణ రెడ్డి
- చౌదరి గూడెం మండల కేంద్రంలో భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు విజయవంతం
- ధరణి ఓ భూతం..: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**జిల్లేడు చౌదరిగూడెం:** భూ సమస్యలన్నింటికి చక్కటి పరిష్కార మార్గం నూతనంగా రూపొందించబడిన భూభారతి చట్టం-2025 అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ నారాయణ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలో తహసిల్దార్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం-2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ఈడి స్క్రీన్ పై భూభారతి చట్టంపై హాజరైన రైతులకు ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా వారసత్వ భూమి బదలీ, మ్యూటేషన్ ప్రక్రియ, భూకమతం, భూధార్ కార్డులో జారీ చేయు విధానం గ్రామస్థాయిలో భూ రికార్డులు నమోదు చేయడం, పాస్ పుస్తకంలో భూమి పటం, కొలతలతో రూపొందించడం, సాదా బైనామ అమలు, తదితర భూ రికార్డుల సరి చేసుకోవడానికి ఏర్పాటు చేసిన భూభారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ క్షున్నంగా వివరించారు. వచ్చే జూన్ నుంచి రెవెన్యూ సదస్సులు గ్రామాల వారీగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి భూ సమస్యను సదస్సుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. **ధరణి ఓ భూతం..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**నాడు ఇందిరాగాంధీ నిరుపేదలకు పెద్దల నుంచి పేదలకు భూదానం చేస్తే ధరణి లో వాటిని సరి చేసుకోవడానికి రైతులు పడ్డ కష్టం వర్ణనాతీతం అని ధరణి భూతమని ఒక కుటుంబానికి చెందిన వ్యవస్థ అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబం తమ సొంత నిర్ణయాలతో రూపొందించిన ధరణి పోర్టల్ లో ఏ నిరుపేద రైతు భూ సమస్య పరిష్కారం అయిందో చూపించాలని డిమాండ్ చేశారు. నేను రైతులకు అవి చేశాను ఇవి చేశాను అని చెప్తున్నా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న మొన్న జరిగిన రజతోత్సవ వేడుకల్లో ధరణి గురించి ఎందుకు మాట్లాడలేదు ప్రజలు గుర్తించాలన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ పైన ఆరోపణలు చేయడమే కాదు ఎవరికి పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్న నాలుగు ప్రజల కోసం పాటుపడాలని ఆయన సూచించారు. భారత్ జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ రైతులకు సంబంధించిన రెండు సమస్యలను గుర్తించారని అందులో రుణమాఫీ మొదటిది అయితే ధరణికి సంబంధించినది రెండవ సమస్యగా ఆయన గుర్తించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి సమస్యల కు సమూల పరిష్కార మార్గంగా భూభారతి చట్టం రూపొందించడానికి కృషి చేసినట్లు తెలిపారు. భూ భారతి చట్టం 2025 ను కేవలం ఒక వ్యక్తి ఒక వ్యవస్థ కాదని అధికారులు నాయకులే కాకుండా రైతులు న్యాయవాదులు సబండ వర్గాలు అనేక రాష్ట్రాల భూ చట్టాలను వివిధ దేశాల భూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం రూపొందించినట్లు తెలిపారు ఈ భూభారతి చట్టంతో ప్రతి వ్యక్తి నేరుగా తన భూ సమస్యను పరిష్కరించుకోవచ్చని అన్నారు పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు జరిగిన తర్వాత ఏ రైతు భూమి సమస్య ఉండదని ఆయన అన్నారు. భూభారతి చట్టం అమలు జరుగుతున్న తీరుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అవసరమైతే సూచనలు సలహాలు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, ఆర్డీవో సరిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు కృష్ణారెడ్డి, నాయకులు జాకారం చంద్రశేఖర్, ఆంజనేయులు, నర్సింలు, బాలరాజ్, రవి, భాస్కర్, ఆయా గ్రామాల నుంచి హాజరైన రైతులు నాయకులు పాల్గొన్నారు.




అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన. అఖిల భారత బీసీ సేన బహుజనుల ముచ్చట్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి దాదాపుగా 33 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది అన్ని కులాల బహుజన నాయకులు పాల్గొనడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ గారు ప్రజా గాయకుడు గద్దర్ తనయుడు సూర్యం అన్నగారు మరియు ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపిటిసి రాములు యాదవ్, కటారి అంజయ్య యాదవ్, బహుజన నాయకులు అందెల కుమార్ యాదవ్ మ్రొి లింగం అంజయ్య యాదవ్ సుధాకర్ యాదవ్ బహుజన కళాకారుడు గణేష్ పాటల రచయిత అశోక్ అన్నగారు %దీజ,ాజ,ాు% మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచ ంద్ర యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత బిసి సేన ఆధ్వర్యంలో బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యాధికారం సాధించడానికి ముందుకు కొనసాగుతామని ఈ బహుజన రాజ్యంలో కుల మతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూస్తూ అన్ని కులాల నుండి నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం, గుర్తింపు లేని కొన్ని జాతి జాతులను సమాజంలో మేలు కొలుపుతాము, అఖిల భారత బీసీ సేన ఆధ్వర్యంలో బీసీల బహుజనుల రాజ్యాన్ని సాధిస్తామని పేర్కొనడం జరిగింది




## వీరన్న గూడెం బొంతపల్లిలో శ్రీ బసవేశ్వర్ మహారాజ్ జయంతి వేడుకలు

సిద్ధాంతాలతో సమాజాన్ని మారుస్తూ, సమానత్వం, బహుళత, శ్రమదానాన్ని ప్రతిపాదించిన మహానుభావుడు శ్రీ బసవేశ్వర్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బొంతపల్లిలోని వీరన్న గూడెంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రసంగిస్తూ, బసవేశ్వర్ సిద్ధాంతాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు.వారి సూక్తులు యుగయుగాలకూ మార్గదర్శకాలని పేర్కొంటూ, సమాజంలో అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ బసవన్నా బోధనలు అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, మద్ది ప్రతాపరెడ్డి, పొన్నబోయినవేణు, శివనాగులు గణేష్అప్ప, రమేష్అప్ప, వినోద్, ఎండి హుస్సేన్, లక్ష్మీనారాయణ, శంకర్ యాదవ్, చంద్రశేఖర్, చక్రపాణి, వినోద్ గౌడ్, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జిన్నారం:** మండలంలోని గల ఐకెపి సెంటర్లో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గారు ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు సహాయ సహకారాలు అందిస్తుంది పండించిన ప్రతి గింజను ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. కావున రైతులందరూ తాము పండించిన పంటను ఐకేపీ సెంటర్లలో విక్రయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు అధికారులు ఆర్డీవో గారు మరియు ఎమ్మార్వో గారు మండల వ్యవసాయ శాఖ అధికారి AO గారు పలువురు అధికారులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకూ జరుగు విద్యుత్ భద్రత వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను బుధవారం ఆవిష్కరించడం జరిగింది. స్థానిక విద్యుత్ శాఖ ఎడి కార్యాలయంలో ఎడి వెంకటరత్నం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎడి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నుండి తప్పించుకునేందుకు, విద్యుత్ ఆదా తదితర అంశాలపై మే 1వ తేదీ నుండి వారోత్సవాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రమే జీవితం.. శ్రమే లక్ష్యం..!

- ఐఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి పి రఘునాయక్
- శ్రమతోనే కార్మికుల భవిష్యత్తు..
- శ్రమ దోపిడీకి వత్తాసు పలికే కేంద్రం చర్యలను ప్రతిఘటించాలి
- కార్మికుల నడ్డి విరిచేందుకే కేంద్రం "ఫోర్ కోడ్స్"
- బహుళ జాతి కంపెనీల మాయలోనే నలుగుతున్న కార్మికులు
- "మే డే" సందర్భంగా మీడియాతో పి. రఘునాయక్

శ్రమే దైవం.. శ్రమే మన ఇలవేల్పు.. శ్రమలోనే నే కార్మికుల భవిష్యత్తు దాగివుంది.. అలాంటి కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు కేంద్రం బహుళ జాతి కంపెనీలకు హక్కు కల్పించిందని ఫలితంగా కార్మికులు తమ ప్రాణాలు అర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం నేడు మాయమైపోయిందని, విలువైన కార్మిక చట్టాలను రూపుమాపి కార్మికుల నడ్డి విరిచేందుకే కేంద్రం "ఫోర్ కోడ్స్" అమలు చేస్తుందని ఐఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి, కార్మిక నేత పి. రఘునాయక్ కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను విమర్శించారు. మేడే సందర్భంగా ఐఎన్టియుసి నేత రఘునాయక్ మీడియాతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలో మొత్తం 170 వరకు చిన్న పెద్ద మరియు భారీ పరిశ్రమలు నెలకొని ఉన్నాయని తెలిపారు. ఇందులో మొత్తం సుమారు 40 వేల మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. ఇందులో 80 నుండి 85% వరకు మొత్తం వలస కార్మికులే వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. కార్మికుల్లో టెక్నికల్ పనులు నిర్వహించే వారు అందరూ ఇతర ప్రాంతాలకు చెందిన వారేనని తెలిపారు. 170 కంపెనీలలో దాదాపు రెండు మూడు కంపెనీలలో మాత్రమే పర్మినెంట్ కార్మికులు ఉన్నారని, నాట్కో, ఎంఎస్ఎన్, పిఅండ్ జి ఇలాంటి కంపెనీలలో కొంత మేరకు పర్మనెంట్ వర్కర్లు కనిపిస్తారనిమిగతా కంపెనీలలో క్యాజువల్, సివిల్, డైలీవెజ్ కార్మికులే దాదాపు ఉంటారని పేర్కొన్నారు. ఏ కంపెనీలో కనీస వేతనాలు దాదాపు అమలు చేయాలని అన్నారు. కార్మిక చట్టాల ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాడువిటీ, దుస్తులు, భద్రతా పరికరాలు, కార్మికులకు విశ్రాంతి గదులు, క్యాంటీన్లు ఉండవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మహిళా కార్మికులకు అరకుర వసతులతో కనీసం టాయిలెట్స్ సౌకర్యం కూడా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ప్రతి కంపెనీ యాజమాన్యం గ్రూప్ ఇన్సూరెన్స్ చేయాల్సి ఉండగా ఒక్క కంపెనీ కూడా గ్రూప్ ఇన్సూరెన్స్ కార్మికులకు చేయదని తెలిపారు. ఎవరైనా కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే యాజమాన్యం దయాదాక్షిన్యాలపై కార్మికుల కుటుంబాలు ఆధార పడాల్సి ఉంటుందని, తోటి కార్మికులు ఎదురు తిరగడం లేదా ఏదైనా ఆందోళనలు జరిగితే తప్ప యాజమాన్యం స్పందించే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. ఒకవేళ గ్రూప్ ఇన్సూరెన్స్ ఉంటే ఏ యాజమాన్యంపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని ప్రమాదం సంభవిస్తే వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.

**కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక కార్మికుల వెతలు ,,,** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్మిక చట్టాలను ఉల్లంఘించి దర్జాగా బహుళ జాతి కంపెనీలకు లాభం చేకూరే విధంగా కేంద్రం ఫోర్ కోడ్స్ చట్టాలు తీసుకువచ్చిందని రఘునాయక్ ఆరోపించారు. భారతదేశంలో నాలుగు కార్మిక చట్టాలు (ఫోర్ కోడ్స్) అనేవి 29 కేంద్ర కార్మిక చట్టాలను విలీనం చేసి, సరళీకృతం చేసిన ఒక సమగ్రమైన మార్పు అని చెబుతూ ఆనాటి అద్భుతమైన చట్టాలను నిర్వీర్యం చేశారని రఘునాయక్ పేర్కొన్నారు. ఈ చట్టాలు 2019-2020 మధ్య కాలంలో రూపొంది, 2025 నుండి దశలవారీగా అమలు చేయబడుతున్నాయని, వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, మరియు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ ప్రవేశపెట్టి కార్మికులకు అవసరమైన








ముఖ్యమైన చట్టాలను నిర్వీర్యం చేశారని రఘునాయక్ ఆరోపించారు. 1986 మే 1న చికాగో నగరాన ప్రాణాలు అర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రూపుమాపి నేడు కేంద్ర ప్రభుత్వం 10 నుండి 12 గంటలు శ్రమ దోపిడిని చేసేందుకు అవకాశం కల్పించిందని ఆరోపించారు. ఆనాడు అనేక పోరాటాలతో 40 ముఖ్యమైన చట్టాలను రూపొందిస్తే నేడు ఫోర్ కోడ్స్ చట్టాలను తీసుకువచ్చి కార్మికులను నడ్డి విరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక కంపెనీలలో యూనియన్ పెట్టుకునే హక్కు ఉంటుందని అదేవిధంగా సమ్మెకు ఉందని ఇవన్నీ ఎక్కడ సరిగమలు కావడం లేదని విమర్శించారు. ఉద్యోగ భద్రత కరువైందని, వర్క్ మెన్ కాంపోజిషన్ లేదని, కార్మికుల హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మరోసారి కార్మికులు సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని రఘునాయక్ పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో కార్మిక లోకం ఏకం కావాలని అన్నారు.

**ఎంపీ రఘునందన్ రావుకు దమ్ముంటే ఫోర్ కోడ్స్ తొలగించండి ..** ఇటీవల నాట్కో కంపెనీ వద్ద మజ్దూర్ యూనియన్ అధ్యక్షులుగా ఎంపీ రఘునందన్ రావు కార్మిక చట్టాల గురించి చాలా మాట్లాడారని అయితే కార్మికుల నడ్డిని పిలుస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై స్పష్టత ఇవ్వాలని రఘునాయక్ డిమాండ్ చేశారు. కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే కార్మికులకు న్యాయం జరిగే విధంగా చట్టాలను తీసుకువచ్చి ప్రస్తుత పని గంటల విధానాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కంపెనీలో దమ్ముంటే ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకురావాలని, కార్మికుల హక్కులకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలను విడనాడాలని సూచించారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న సూక్తిని పాటించి కార్మికులు మే డే స్ఫూర్తిని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం విధానాలపై తిరగబడాలని రఘునాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రమజీవులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.

---

## షాద్ నగర్ యువ న్యాయవాది సి మన్వీర్ "జూనియర్ సివిల్ జడ్జి"గా ఎంపిక



షాద్ నగర్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది సి. మన్వీర్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వెలిబుచ్చినారు. ఈ సందర్భంగా న్యాయవాది కక్కులూరి వెంకటేష్ గుప్తా ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ రావులహరీష్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కీ అశోక్**



నెక్కొండ ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి యాదగిరి తండ్రి బొడ్డుపల్లి లచ్చయ్య మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ , నెక్కొండ పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఆవుల శ్రీను, ఈదు నూరి సాయికృష్ణ, నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, పెద్దకోర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్షులు భీమన్న పెద్దకోర్పోల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంలో రెండు సిసి రోడ్లను ప్రారంభించి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాగం, బాపు ,అంబెడ్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకొని ప్రజలకు వారి విలువలను తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి మొగ్గలు మర్చిపోయావా గంగాధర్ చౌదరి?:మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి

- గంగాధర చౌదరి నీవు వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్తా



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి, పెదపూడి):** గత బుధవారం నాడు ఇళ్లు కూల్చేస్తున్న సమయంలో స్థానిక తెలుగు దొంగల పార్టీ నాయకుడు పేకాట గంగాధర్ చౌదరి ని మా సామాన్లు తీసుకోవడానికి కొంచెం సమయం ఇవ్వమని దోమాడలో ఇళ్లు కోల్పోయిన బాధితుడిఅభ్యర్థించినా కనీసం స్పందించలేదని అనపర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.బుధవారంమాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ అసలు నీకు మానవత్వం ఉందా గంగాధర్ చౌదరి?సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కళ్యాణమండపం ముసుగులో ఎంత దోచుకున్నావో అందరికీ తెలుసని, పెద్దాడ గ్రామంలో చెరువు గట్టున ఉన్నటువంటి గెస్ట్ హౌస్ లో పేకాట క్లబ్ ని నువ్వు నీ వియ్యంకుడు(బావమరిది) కలిసి నడిపించే విషయం మర్చిపోయావా? అంటూ విరుచుకుపడ్డారు. పోలీసులకి పట్టుబడితే ఆ కేసు మాఫీ కోసం నువ్వు వేసిన పిల్లి మొగ్గలు మర్చిపోయావా పేకాట గంగాధర్ చౌదరి? అంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రశ్నించారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా ఏ విధంగా డబ్బులు నొక్కేసారో మీ నాయకులు అందరూ మాట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.బూత్ ఏజెంట్స్ కి ఇవ్వమన్న డబ్బుని మీరు ఏ విధంగా నొక్కేసారో మీ నాయకులే ఆశ్చర్యానికి గురౌతున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు.నువ్వు నా వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెప్తా గంగాధర్ చౌదరి అంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి హెచ్చరించారు. నువ్వు గుండె జబ్బుతో బాధపడుతున్నావనే ఉద్దేశంతో నేను ఇంకా నీ చిట్టా మొత్తం విప్పలేదు నీ చిట్టా మొత్తం విప్పితే నీకు ఏమి అవుతుందో అని మొత్తం చెప్పట్లేదన్నారు.ఇదే నీకు చివరి సారిగా చెప్పటం ఇంకో సారి నా వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే సహించను, తాట తీస్తా, నీకు బెండు తీసే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్న సంగతి మర్చిపోకు గంగాధర్ చౌదరి అని గట్టిగా సత్తి వార్నింగ్ ఇచ్చారు. నువ్వు చేసిన పాపాలకు కొంచెమైన పరిహారం రావాలంటే దోమాడ బాధితులను కలిసి క్షమించమని వాళ్ళ కాళ్ళ మీద పడి వేడుకోమని మాజీ ఎమ్మెల్యే సూచించారు.ఇప్పటి నుంచైనా కొంచెం మనిషిగా బ్రతుకు గంగాధర్ చౌదరి అంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి ఉచిత సలహా ఇవ్వడం విశేషం.

## భూగర్భ జలాలు పెరిగితేనే రాబోయే తరాలకు మనుగడ

- ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** భూగర్భ జలాలు పెరిగితేనే రాబోయే తరాలకు మనుగడ సాధ్యమౌతుందని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దికొండ, మొద్దులమడ, నందిపాడు, కోయరంగాపురం, నారాయణపురం, అనంతారం గ్రామాలకు అనుసంధానంగా ఉన్న చెరువులు పంట కాలవలు చెక్ డ్యామ్ ల నిర్మాణం పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే జారె శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసి రైతులకు మేలు కలిగించే లక్ష్యంతో చెరువుల మరమ్మత్తులు, పంట కాలవల అభివృద్ధి, నూతన చెక్ డ్యామ్ ల నిర్మాణం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రోజు నీటిని ఒడిసి పడితేనే భావితరాలకు ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. భూగర్భ జలాలు అడుగంటకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, ఇరిగేషన్ డిఈఈ ఎల్ కృష్ణ, ఏఈఈ బి కృష్ణ, ఆర్ఐ పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, మండల నాయకులు జూపల్లి రమేష్, టి రాంబాబు, మొగళ్ళపు చెన్నకేశవులు, జూపల్లి ప్రమోద్,సుంకవల్లి వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

---



## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డు లోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు బండి రమేష్ గారి అధ్యక్షత నజరిగింది. ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి గారు సభను ప్రారంభించి ముఖ్య నాయకులను వేదిక పైకి ఆహ్వానించారు. తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గాలలోని బ్లాక్ అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షుల యొక్క కొత్త నియామకాలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తు స్వీకరించే కార్యక్రమం పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారు తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పాత మరియు కొత్త నేతల కలబోతతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మేడ్చల్ జిల్లాకి పరిశీలకు లుకులుగా వచ్చినటువంటి దుర్గం భాస్కర్, పారిజాత రెడ్డి గారు తెలియజేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కూడా పనిచేయాలి అని , పనితీరును బట్టి పదవులు వరిస్తాయి అని కార్యకర్తలతో అన్నారు. బండి రమేష్ గారు ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అద్భుతమైనటువంటి పథకాలను ప్రవేశపెట్టింది అని సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ యువ వికాస పథకం ,అలాగే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ,మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, ఇలా ఎన్నో జనారంజకమైనటువంటి పథకాలు ప్రవేశపెట్టిందని ఈ పథకాల యొక్క పారదర్శకత ప్రజలకు అర్థమయ్యేలాగా కార్యకర్తలు అందరూ కూడా చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా సోషల్ మీడియా మాధ్యమాల ద్వార మరియు ప్రజాక్షేత్రం లో ప్రజలను నేరుగా కలిసి పథకాల యొక్క ఆవశ్యకతని కాంగ్రెస్ పార్టీ యొక్క పనితీరుని ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజెప్పి ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నటుటువంటి దుష్ప్రచారాన్ని త్రిప్పి కొట్టాలి అన్నారు. ఇంకా సత్యం శ్రీ రంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గారు తూము సంతోష్ , సతీష్ రెడ్డి, లక్ష్మయ్య , పుష్పా రెడ్డి గారు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , మహిళా బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారు షాపులో దొంగతనం

**● వారం రోజు తేడాల్లో రెండు చోట్ల దొంగతనాలు**



**పత్తికొండ ఏప్రిల్ 30:–** పత్తికొండ పట్టణంలో వారం రోజులు తిరగకుండానే రెండు చోట్ల దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. దూరకొండకు చెందిన అక్బర్ అనే వ్యక్తి పత్తికొండ గుత్తి సర్కిల్ దగ్గర బంగారు షాపు నిర్వహిస్తూ ఉన్నాడు. మంగళవారం రాత్రి యధావిధిగా షాపుకు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. బుధవారం ఉదయం షాపు తీసేందుకు వచ్చి షాపు తెరిచి చూసి అవాక్కు అయ్యాడు. షాపులో చిందరవందరగా పడిన వస్తువులు, షాపు పైభాగం కన్నం పడి ఉండడాన్ని చూసి అవాక్కయ్యాడు. షాపులో మూడు లక్షల రూపాయల నగదు, ఆర్డర్ పై నగలు తయారు చేసేందుకు తీసుకున్న 30 గ్రాముల బంగారు, ఒకటిన్నర కేజీ వెండి దొంగతనానికి గురైంది. విషయం తెలుసుకున్న వెంటనే ఆయన పత్తికొండ పోలీసులకు సమాచారం అందించాడు. షాపులో వేలిముద్రలు, పాదముద్రలు, షాపు పైభాగం రంధ్రం పెట్టి ఉండడాన్ని పోలీసులు ఫోటోలు తీసుకొని సమాచారాన్ని పై అధికారులకు తెలియజేశారు. ఇదిలా ఉండగా వారం రోజుల క్రితమే స్థానిక తీరుబజార్లోని ఓ మెకానిక్ ఇంట్లో సైతం 45 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఇలా వారంలో రెండు రెండు చోట్ల దొంగతనం దొంగతనాలు జరగడంతో ప్రజలు భయపడుతున్నారు. పోలీసులు గట్టిగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పై దొంగతనాలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మాదక, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**● మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదు**



**పత్తికొండ, రూరల్ ఏప్రి ల్ 30:–** మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ముఖ్యంగా మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు విక్రయించరాదని సీఐ జయన్న, విజిలెన్స్ అధికారి సృజన కుమారులు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఈగల్ టీం ఆధ్వర్యంలో స్థానిక మెడికల్ షాపుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మత్తుకు అలవాటుపడ్డ వారు చాలామంది మెడికల్ షాపుల్లో "ఎన్ఆర్ఎక్స్" మందులు వాడి మత్తు పొందుతున్నారన్నారు. ముఖ్యంగా మెడికల్ షాప్ యజమానులు ఎన్ఆర్ఎక్స్ మందులు వికరించరాదని సూచించారు. ఎవరైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇచ్చినట్లు తెలిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా మాదకద్రవాలు గానీ అనుమతులేని మందులు వికరిస్తున్నట్లు తెలిస్తే 1972 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# హెూమంతో ప్రారంభమైన మహాభారత యజ్ఞం

**రామాపురం ఎప్రిల్ 30 :–**మండలకేంద్రమైన రామాపురంలో బుధవారం నుండి 18 రోజుల పాటు జరిగే మహా భారత యజ్ఞానికి హెూమం నిర్వహించారు. మహాభారత కమిటీ సభ్యుడైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో హెూమ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు పది మంది దంపతులు ఈ హెూమంలో పాల్గొన్నారు. మహాభారతాన్ని మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు హరికథ రూపంలోనూ రాత్రుల సమయాల్లో పౌరాణిక నాటకాల రూపంలోనూ ప్రదర్శిస్తారు. మహాభారత యజ్ఞానికి పాండవులు ద్రౌపతి మాత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మహాభారతం జరిగే చోట ఏర్పాటు చేసి హెూమాలు నిర్వహించారు. మహాభారతం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు సుభిక్షంగా ఉండాలని నమ్మకం అందరిపై ఉంటుంది వర్షాలు బాగా కురవడం పంటలు బాగా పండడం ప్రజలు సుఖసంతోషాలతో ఉండటం వంటివి ఉంటాయని ప్రజలు నమ్ముతారు. ఈ హెూమం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా తెల్లవారుజామున మూడు గంటల నుంచి 10 గంటల వరకు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. మండలానికి చెందిన నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులైన రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దామోదర నాయుడు, వెంకటేశు, నాగభూషణ్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, ఎం రెడ్డప్ప రెడ్డి ప్రసాదు, హరినాథ దామోదర నాయుడు తదితరుల పాల్గొన్నారు.



# సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు

**● జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 30 :–** సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి, సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. బుధవారం మహాత్మా బసవేశ్వర 892 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులుపూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరినీ కుల మతాలకతీతంగా ఏకం చేసిన మహనీయుడు అని కొనియాడారు. 12 వ శతాబ్దం లో కర్ణాటక లో జన్మించిన బసవేశ్వరునికి ఆ రోజుల్లోనే మనుషులంతా ఒక్కటే, అందరూ సమానం అనే ఆలోచనలు ఉండడం చాలా గొప్ప విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి సమ సమాజం వైపు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న స్థాయి ఉద్యోగిగా చేరి గొప్ప గొప్ప పదవులను పొంది ఖ్యాతి చెందారని తెలిపారు. ప్రతిరోజు దాదాపు రెండు లక్షల మందికి భోజనం పెట్టి తర్వాత భోజనం చేసేవారని, తన ఉపదేశాలతో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, సౌత్ ఇండియాలోనే ఒక దేవునిగా పూజించబడుతున్నారన్నారు. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు. సెట్కూర్ సీఈవో డా. వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజి.మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప, యాగంటి ఈశ్వర్, మల్లికార్జునయ్య, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# హచ్ కమిటీ హసన్‌కు ఘన సన్మానం

**● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం**

**● పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా**

**రాయచోటి ఏప్రిల్ 30 :–** విజయవాడ హచ్ కమిటీ ఆఫీసు నందు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా ఘనంగా సన్మానించారు అనంతరం గాజుల ఖాదర్. బాషా మాట్లాడుతూ గతంలో హజ్ యాత్రకు. వెళ్లాలంటే అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో హజ్ యాత్రికులు చాలా ప్రాయా సాలకు గురి అయ్యే వారనీ చాలా ఇబ్బందులు పడేవా రని అటువంటి సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి ముస్లింల గురించి ఆలోచించి హజ్ యాత్ర సులభతరం చేయాలని హైదరాబాద్ నాంపల్లి నందు 12 అంతస్తుల హజ్ భవనాన్ని నిర్మించి హజ్ యాత్రికులకు సులభతరం చేసి మరియు నేరుగా జిద్దాకు వెళ్లేందుకు విమాన సౌకర్యం కల్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దేఅని చెప్పారు విభజన తర్వాత కూడా విజయవాడ నందు 80 కోట్ల రూపాయలతో హజ్ హౌస్ ను నిర్మించడం జరిగింది మరియు కడపలో 12 కోట్ల రూపాయల విలువైన స్థలము 22 కోట్లతో హజ్ హౌస్ భవనాన్ని నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడు దే అని చెప్పారు ముస్లింల గురించి చంద్రబాబు నాయుడు వారు ఎంతో ఆలోచించి ముస్లింలు వెనుకబడి ఉన్నారు వాళ్లు అభివృద్ధి చెందాలన్నదే ఆయన ఆశయమని తెలిపారు గత వైసిపి ప్రభుత్వంలో హజ్ యాత్రికులకు ఎటువంటి సౌకర్యము కల్పించలేదు కేవలం ముస్లింలను మాయమాటలతో మోసం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన హచ్ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వీరబల్లి వేనిషా తోటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**రాయచోటి ఏప్రిల్ 30 : –** మామిడిపండ్లలో వీరబల్లి బేనీషపళ్ళు రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందినవని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అన్నారువీరవల్లి మండలంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతులతో ముఖాముఖి సమావేశం జరిగింది వీరబల్లిలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది రైతుల సమస్యలు విన్న తర్వాత రంగారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో ఈ నియోజకవర్గాలకు సంబంధించిన బడిన 30 మండలాలు ఉన్నాయి అయితే ఈ ఆరు నియోజకవర్గాలకు కూడా అన్నమయ్య జిల్లాలో గుర్తింపు మామిడి తోటలకు వీరబల్లి మామిడి పండ్లు అంటే ఎక్కడ పోయినా కూడా మార్కెట్లలో అంత గిరాకీ ఉండేదని అయితే దాదాపుగా నాలుగు సంవత్సరాల నుంచి మామిడి తోటలు దిగుబడి తగ్గిపోయిందని ఒక వైపున కరువుతో మరియు ఒక వైపున అకాల వర్షాలతో అరాకొర కాపు వచ్చిన కూడా వడగండ్ల వర్షంతో నేలమట్టం కావడం జరిగింది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతు సంఘం తరపున తెలియజేయడమేమనగా ఈ మామిడి తోటలో నమ్ముకుని కేవలం ఇదే బతుకుదెరువు అని అప్పు చేసి ఎగమల్లుకుండే పరిస్థితి ఈ ఏరియా రైతుల్లో నెలకొని ఉంది ఈ మామిడి తోటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్య తీసుకుని ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ వెంటనే మంజూరు చేసి మే 10 కి లోపల రైతుల ఖాతాలో వేయాలని అదేవిధంగా ఈ టైం లో బ్యాంకుల్లో అప్పులు తీసుకుని రెన్యువల్ చేసే టైం కూడా ఆసన్నమైందని ఈ రైతులను కాపాడాలని రైతులు రెన్యువల్ చేసుకునే విధంగా బ్యాంకులలో కూడా తెలియజేస్తున్నాం మరి ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలు ఇన్సూరెన్స్ కూడా ఒక ఎకరాకు వచ్చి 2002 50 ఇన్సూరెన్స్ కట్టించుకోవడం జరిగిందని మరి కొంతమంది ఆ రెండువేల 500 కూడా కట్టలేని రైతులు కూడా ఉన్నారు. ఇటువంటి రైతులను గుర్తించి కారు రైతులందరినీ పరిగణములోకి తీసుకొని ఇందులో ఉండబడినటువంటి రైతులకు ఏ విధంగా కల్పిస్తారో అదే విధంగా కబురు రైతులకు కూడా కల్పించాలని రైతులను ఆత్మ హత్యలు నుంచి కాపాడాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతాంగాన్ని ఆదుకొని అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కూడా మీ పదికి లోపల రైతుల ఖాతాలకు జమ చేసి రైతుల ఆత్మహత్యలు కాపాడాలని మరొకసారి ప్రభుత్వాలకు తెలియజేస్తూ నాము రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ నాయుడు శేఖరు రవణమ్మ మల్లమ్మ మరి కొంతమంది రైతులు పాల్గొనడం జరిగింది.



# ఆర్డిటి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేసి ఆర్ డి టి వారి సేవా కొనసాగించాలి

**పత్తికొండ ఏప్రిల్ 30:–** ఆర్డిటి ఎఫ్ సీఆర్ ఏ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ చేసి ఆర్డిటి వారి సేవా కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో ఏవో సుదర్శన్ కి వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ గురుదాస్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కారన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పత్తికొండ మండల కార్యదర్శి కే సిద్దు, పెద్దహుల్తి సిపిఐ శాఖ కార్యదర్శి ఎం రాజప్ప తో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి డి .రాజా సాహెబ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోనే అనేక గ్రామాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఓ కల్పతరువు వంటిదని ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేదని స్పష్టం చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పారు. ఐదున్నర దశాబ్ధాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీ నేడు ప్రమాదంలో పడిపోతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించకపోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలని తెలిపారు.



# నేటి నుంచి ఏపీజీబీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా మార్పు




**రామాపురం ఏప్రిల్ 30:-** నేటి నుంచి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మారినట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇంతియాజ్ తెలిపారు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో మొత్తం నాలుగు బ్యాంకులు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో విలీనం అయ్యాయని అందులో ఒకటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి వికాస్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ 4 బ్యాంకులు కలిసి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మే ఒకటో తేదీ నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు మార్పు చెందిన బ్యాంకు పేర్లను బుధవారమే బ్యాంక్ సిబ్బంది ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మార్చి బ్యాంకు బోర్డులను సరి చేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ ఇంతియాజ్,ఫీల్డ్ ఆఫీసర్ శీను,క్యాషియర్ వాసవి,ప్రసన్న,శ్రీ గౌరి,నవీన్,చందు,బాబు, రమేష్,బీసీలు పాల్గొన్నారు

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాల కల్పనకు యూసీఐఎల్ విరాళం

- ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ53.67 లక్షల చెక్ అందజేత
- సంస్థ ప్రతినిధులను అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప టౌన్ ఏప్రిల్ 30:-** యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాలు కల్పన, పరికరాల కొనుగోలు కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధుల కింద రూ. 53.67 లక్షల విరాళ చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి అందజేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) డైరెక్టర్ (టెక్నికల్) మనోజ్ కుమార్, జనరల్ మేనేజర్ (మిల్ ) సుమన్ సర్కార్ యు.సి.ఐ ఎల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కలసి చెక్ ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు అందజేసిన నిధులతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్ లో ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్, ఓబీజీ గైనిక్ ఇఎన్టి, రేడియాలజీ అనిస్థిసియా డిపార్ట్మెంట్స్ లలో పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నట్లు తెలిపారు.ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.చెక్కు అందజేసిన వారిలో యూసీఐఎల్ సిఎస్ఆర్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, జియాలజిస్ట్ సురేంద్ర విజయ్ కుమార్, మేనేజర్ పీకే నాయక్ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలులు తనకి



**జమ్మలమడుగు ఏప్రిల్ 30:-**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ల ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమును వివరించారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, జైళ్లలో బాల నేరస్తులు ఉంటే గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం మొదలగు అంశాలను వివరించారు. అనంతరం జైలు పరిసరాలను, టాయిలెట్లను, వంట గదిని, వసతి గదులను, పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితిని, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని, ప్రొద్దుటూరు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూర సబ్ జైలుల సూపర్డెంట్ లు, ఇంచార్జ్ సూపర్డెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# కాటమ్మ గుడి స్థలం స్మశాన స్థలం సమస్యలు తీర్చాలి

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 30 : -** మండల పరిధిలోనే.మంగంపేట ఆర్ ఆర్-5 కాపుపల్లి కాటమదేవుని గుడికి స్థలం , పరిహారం, పశువుల మేతబీడు స్థలం, స్మశాన స్థలం సరిగ్గా ఏడు సంవత్సరాల క్రితం ఏపీఎండిసి సంస్థ అవసరాల కోసం భూసేకరణలో భాగంగా నష్టపరిహారం కోసం ప్రాధమిక సర్వేలో భాగంగా రెవెన్యూ వారు కాపు పల్లి గ్రామానికి నంబర్లను వేయడం జరిగింది. హైకోర్టులో కేసులు ఉన్నందున కాటమ దేవుని గుడికి నంబర్లు వేయడం(స్వాదీనం కోసం) చేయకూడదని ఆరోజున రెవెన్యూ వారు తెలిపారు. సర్వే 8 లో 72.77 ఎకరాలు పశువుల మేత బీడు కాటమదేవుని గుడి స్థలము స్మశాన స్థలములి ఉండగా ఈ రోజున దాదాపు ఉన్న స్థలాన్ని అంతా ఏపీఎండీసీ సంస్థ కొంత చట్ట వ్యతిరేకంగా కొన్ని అనుమతులు లేకుండా సుద్ద బొగ్గు వ్యర్థాలతో నింపి వేసింది. ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఉపయోగం లేకుండా ఉంది. ఇప్పటికీ కూడా పశువుల మేత బీడు స్థలం, స్మశాన స్థలం, కాటమదేవుని గుడికి పరిహారం విషయంలో మాకెలాంటి సమాచారం ఇవ్వకపోవడం శోచనీయం. చిన్న చిన్న విషయాలకు కూడా కఠినంగా వ్యవహరించే CPO సుదర్శన్ రెడ్డి ఈ విషయంలో మాత్రం ఎందుకు చట్టాలకు ప్రజలకు వ్యతిరేకంగా వెళ్తున్నారు దీనిపైన త్వరలోనే దశలవారీ చట్టపరమైన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నామని పత్రికా ముఖంగా తెలుపుతున్నాము అని అన్నారు

# నేడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**దేవనకొండ ఏప్రిల్ 30:-** కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లను పంపిణీ చేసి ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పెంచిన పెన్షన్ విధానాన్ని అమలులో భాగంగా గురువారం దేవనకొండ మండలం కొత్తపేట గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే అదే గ్రామనికి చెందిన తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు కొత్తపేట మహేష్ ఆహ్వానం మేరకు ఆకుల రాజేశ్వరమ్మ, ఆకుల రామయ్య కుమారుడు గౌరీశంకర్ వివాహ వేడుకలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు మండల క్లస్టర్, యూనిటీ బూత్ ఇంచార్జిలు, మాజి జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల ఐటీడీపి. తెలుగు యువత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# అమరావతికి మోడీ వచ్చేది.. సున్నం కొట్టడానికి ...



**కడప ఏప్రిల్ 30 :-** అమరావతి మోడీ వచ్చి మట్టి పోసి పోయారు. మరల ఇప్పుడు సున్నం కొట్టే దానికి వస్తున్నారా అని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అమీద్ అన్నారు. బుధవారం ఈ సందర్భంలో కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. అనంతరం నగర ఉపాధ్యక్షులు అమిద్, డివిజన్ ఇంచార్జ్ లు మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ 'అమరావతి క్యాపిటల్ కమిటీ' ప్రకటించి రెండు రోజులే అవుతుంది.ఇంకా పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించకుండానే కూటమి ప్రభుత్వం భయపడుతుంది. ప్రధానమంత్రి మోడీ అమరావతి పర్యటన నేపథ్యంలో మన రాజధాని కోసం ఏం అడగాలి అనే విధివిధానాలు కోసం పార్టీ కార్యాలయానికి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైస్ షర్మిల రెడ్డి ని ఎందుకు మీ పోలీసులతో అడ్డుకుంటున్నారు. బయటకు రానీయకుండా ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారు..? రాజ్యాంగ హక్కులను ఎందుకు ఉల్లంఘించాలని ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది.గతంలో ప్రధానమంత్రి మోడీ వచ్చి మట్టి పోసి పోయారు ఇప్పుడు సున్నం కొట్టే దానికి వస్తున్నారా? అమరావతి ని కాపిటల్ ఏ విధంగా డెవలప్ చేస్తారో ఇంతవరకు చెప్పలేదు, గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం క్యాపిటల్స్ పేరుమీద టైం పాస్ చేశారు 3 క్యాపిటల్స్ అన్నారు 1 క్యాపిటల్ కూడా దిక్కు లేకుండా పోయింది, ఇప్పుడేమో మళ్ళీ కూటమి ప్రభుత్వం మళ్లీ కాపిటల్ డెవలప్మెంట్ అంటూ ప్రజలకు మబ్బుపెట్టే కార్యక్రమం చేస్తున్నారు. అప్పుడు ప్రజల ముఖాన మట్టి కొట్టారు. ఇప్పుడు ఏం కొట్టాలని వస్తున్నారు.అమరావతి డెవలప్మెంట్ అథారిటీ కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా డబ్బులు వచ్చాయని చెప్పారు. ఆ డబ్బులు ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారు లెక్కలు చెప్పాలి రాజధాని అందరికీ కావాలి కానీ గతంలో మీరు రాజధాని కోసం కొన్ని వేల ఎకరాలు ల్యాండ్ పోలింగ్ చేశారు ఇప్పుడు మళ్లీ ల్యాండ్ పోలింగ్ మీద రైతులను ఇబ్బంది పెడుతున్నారు. అప్పటిలో ల్యాండ్ పోలింగ్ చేసి సరిపోతుందని చెప్పిన మీరు ఇప్పుడు మీరు రాజధాని పేరు మీద రైతుల దగ్గర భూములు లాక్కొని మీ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మీ బినామీల పేర్లు మీద మార్చుకునేందుకు మీరు చేస్తున్న కుట్ర బయటపడుతుందని భయంతో కాంగ్రెస్ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల రెడ్డి ని అరెస్ట్ చాలా దుర్మార్గం. ప్రధానమంత్రి మోడీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ఇప్పుడు వరకు ఆంధ్ర రాష్ట్రాన్ని గాని భారతదేశానికి గాని ఏమన్నా చేశారా అని ప్రశ్నిస్తున్నాం మీరు వచ్చినప్పటినుండి హిందు -ముస్లిమ్స్ అని గొడవలు తప్ప మిగతా చేసింది ఏమీ లేదు, వక్ఫ్ ఆస్తులను మీ బినామీలకు అప్పచెప్పాలని కుట్రతో వక్ఫ్ అమెండ్మెంట్ యాక్ట్ తెచ్చారు మీరు. మీరు అధికారంలో వచ్చినప్పుడు నుంచి ఏదో ఒకటి నల్ల చట్టం తేవడం రైతులని దేశ ప్రజలని ఇబ్బంది పెట్టడం తప్ప మీరు చేసింది ఏమీ లేదన్నారు.ఆంధ్ర రాష్ట్రానికి ఏం మేలు చేశారు , పార్లమెంటులో ఆంధ్ర రాష్ట్రానికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తా అని చెప్పి. ఆ వాగ్దానం మీరు తుంగలో తొక్కి ఆంధ్ర ప్రజలు ముఖం మీద మట్టి కొట్టారు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ మీరు ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నారు ? ఆంధ్ర రాష్ట్రానికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా, క్యాపిటల్ డెవలప్మెంట్ కావాలంటే ఒక కాంగ్రెస్ తోనే అది సాధ్యం, గతంలో చూసుకుంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ ను ఏ విధంగా క్యాపిటల్ చేశారో అదే విధంగా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కచ్చితంగా వస్తుంది. షర్మిల నాయకత్వంలో అమరావతినీ నెంబర్ వన్ క్యాపిటల్ గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు హమీద్ , డివిజన్ ఇంచార్జ్ లు బాబ్జి , జహార్, కమల్, దినకర్ రెడ్డి, రంతుల్లా ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలోనీ జాబ్ మేళాకు విశేష స్పందన

**పులివెందుల ఏప్రిల్ 30:-** పులివెందుల పట్టణంలోని మెప్మా కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది పులివెందుల లోని ఆదిత్య బిర్లా కంపెనీ వారు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా ప్రత్యేకించి మహిళల కోసమే ఏర్పాటు చేశారని దీనిని అర్హులైన మహిళలందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు ఆదిత్య బిర్లా కంపెనీ ఆధ్వర్యంలో టైలరింగ్ కు సంబంధించిన జాబ్ మేళాను ఏర్పాటు చేశారన్నారు ఈ జాబ్ మేళాలో నిరక్షరాశులతో పాటు ఐదవ తరగతి నుంచి డిగ్రీ చదివిన మహిళలు కూడా పాల్గొని వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు నాగలక్ష్మి హరి ప్రసాద్ ఆదిత్య బిర్లా కంపెనీ ప్రతినిధులు జయకుమార్ ప్రభాకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# అక్షయ తృతీయ సందర్భంగా నరసింహ స్వామికి చందనోత్సవం

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 30:-** అక్షయ తృతీయ సందర్భంగా నరసింహ స్వామికి చందనోత్సవం నిర్వహించారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్తపీఠం ఆధ్వర్యంలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయ సము దాయంలోని ఉపాలయం లోని సుదర్శన యోగ నరసింహ స్వామి వారికి, శ్రీ మహావిష్ణువుల వారి మూలవిరాట్టుకు ప్రాత: కాలం నుండే గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలం కరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా రెండు విగ్రహాలకు చందనోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కథలు విజ్ఞానాన్ని పెంపొదిస్తాయి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 30:-** కథలు విజ్ఞానాన్ని పెంపొదిస్తాయని డి.కె.చదువుల బాబు తెలిపారు. స్థానిక రామేశ్వరం లోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ లో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సాహిత్యంలో మెళుకువలను, ఆయన రాసిన దొంగ ఎవరు, ఎలుగు పందెం, విజయ రహస్యం మొదలగు కథలను గురించి వివరించారు. కథలు భావితరాలు ఆచరించాల్సిన నైతిక విలువలని తెలిపారు. వసంతపేట మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ విద్యార్థులకు ధ్యానంలో శిక్షణ ఇచ్చారు. జిరాఫీ చెస్ కోచ్ లు నాగార్జున, అరవింద్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డే అవగాహన సదస్సు

**కనేకల్ ఏప్రిల్ 30 :** కనేకల్ మండలంలోని కొత్తపల్లి గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం కనేకల్ మండల రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పౌర హక్కుల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని అన్నారు.రాజ్యాంగంలోని సమానత్వం ,స్వేచ్ఛ , వెట్టి చాకిరి నిర్మూలన గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి పౌరులు రాజ్యాంగానికి లోబడి తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ ప్రజలకు ప్రభుత్వం నుండి పొందవలసిన హక్కుల గురించి కూడా శాఖల వారిగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ , ASI , హెడ్ కానిస్టేబుల్ , మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో చిక్కన్న , గ్రామ రెవిన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దలు

**గాలివీడు ఏప్రిల్ 30:–** గాలివీడు మండలం వెలిగల్లు గ్రామంలో జమియా మస్జీద్ నందు బుధవారం నాడు రెడ్స్ సంస్థ సి. ఎస్. డబ్లు భారతమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దల సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చెయ్యకూడదని అలా చెయ్యడం వలన ఆరోగ్య సమస్యలతో పాటు చాలా విధాలుగా నష్ట పోతామని బాలికల వయస్సు 18సంవత్సరాల లోపు, బాలుర వయస్సు 21సంవత్సరాల లోపు ఉంటే దానిని బాల్య వివాహం అంటారు అని వివరించారు. బాల్య వివాహం చేస్తే తల్లి తండ్రులపైన మరియు బంధువుల పైన రెండు సంవత్సరాలు జైలు శిక్ష, అలాగే లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది అని తెలియజేశారు. మీ చుట్టు ప్రక్కల ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి తెలియజేయాలనీ తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ చిన్న పిల్లలకు వివాహం చెయ్యడం వలన శారీరకంగా, మానసికంగా, ఆరోగ్య పరంగా, విద్య పరంగా చాలా నష్ట పోతామని తెలుపుతూ బాల్య వివాహ రహిత ప్రతిజ్ఞ అందరిచేత చేయించారు.

# నేటి నుండి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కళ్యాణం, రథోత్సవం





**పత్తికొండ ఏప్రిల్ 30:–**కలియుగ దైవంగా పత్తికొండలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ రథోత్సవం వేడుకలు గురువారం నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ ధర్మకర్త అమరావతి శివరామ కృష్ణయ్య తెలిపారు. గురువారం నుండి పూజలు మొదలై శుక్రవారం ఉదయం స్వామివారి కల్యాణం సాయంత్రం స్వామి వారి రథోత్సవం జరుగుతుంది అని తెలిపారు. కళ్యాణోత్సవం రథోత్సవానికి సం బంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆలయానికి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. పత్తికొండ కొత్తపేటలో వెలిసిన స్వామివారి కల్యాణోత్సవం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అతి పురాతనమైన ఈ ఆలయంలో పూజలు విశేష ంగా జరుగుతాయి. భక్తులు స్వామివారి కల్యాణోత్సవం రథోత్సవంలో స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# హిట్ అండ్ రన్ కేసులపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

**కర్నూలు ఏప్రిల్ 30:–** జిల్లా జడ్జి మరియు అధ్యక్షులు జి. కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లో కర్నూలు, మరియు నంద్యాల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు న్యాయ మూర్తికి కర్నూలు జిల్లాలో 76 మరియు నంద్యాల జిల్లా 38 హిట్ అండ్ రన్ కేసులు ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు. ఈ కేసులను త్వరిత గతిన పరిష్కరించి భాదితులకు సరైన నష్ట పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ రాము నాయక్, కర్నూలు రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భారతి చవాన్, కర్నూలు డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీస్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, డిసిఆర్ బి, సిఐ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవలు చిరస్మరణీయం

- పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



**కడప ఏప్రిల్ 30:–** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏప్రిల్ నెలాఖరున పదవీ విరమణ పొందిన ఎం.పర్వీన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్–155 (చిన్నచౌకు పి.ఎస్), ఎస్. జయశంకర్, ఏ.ఎస్.ఐ (ఎస్.సి, ఎస్టీ సెల్ కడప ), ఎస్.శ్రీనివాసులు, ఎస్.ఐ(డి.ఎస్.బి, కడప) లను జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్.పి గారు భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు.స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్, ఎ.ఆర్ డి.ఎస్పీ కె. శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆర్.ఐ వీరేష్, శివరాముడు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటకులపై పెహల్గామ్ ఉగ్రదాడి పిరికిపంద చర్య

- ఇప్పటికైనా పాకిస్తాన్ నీచ బుద్ధి మానుకోవాలి
- జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి



**జమ్మలమడుగు ఏప్రిల్ 30:–** కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతం లో సంతోషం కోసం విహార యాత్రకు వచ్చిన పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దొంగ చాటుగా వచ్చి అమానుషంగా దాడి చేసి 28 మందిని చంపడం పిరికిపంద చర్య అని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా షాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో వైయస్సార్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధికార జాయింట్ సెక్రెటరీ మరియు 1వ వార్డు కౌన్సిలర్ ముల్లా జానీ ఆధ్వర్యంలో పాకిస్థానీ ఉగ్రవాదులు ఫెయిల్గామ్ లో పర్యాటకులను అతి దారునంగా చంపిన విషయంపై ఖండిస్తూ పాకిస్తాన్ డౌన్డౌన్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జామీయా మసీదు పీఠాధిపతి మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ముస్లిం భాయి భాయి అంటూ సోదర భావంతో ఎలాంటి విద్వేషాలు లేకుండా జీవిస్తున్నారని, అలాంటి భారతదేశంలో పాకిస్తానీ ఉగ్రవాదులు దొంగచాటుగా వచ్చి ఒక్కసారిగా అమాయక ప్రజలపై దాడి చేసి చంపడం ఎంతో నీచమైన చర్యఅన్నారు. అనంతరం మైనార్టీనాయకులు ముల్లా జానీ మాట్లాడుతూ ఎప్పటికీ భారత దేశంలో పుట్టిన ముస్లింలు ఇక్కడే పుట్టారని ఇక్కడే చస్తారని, దేశం కోసం పోరాటం చేయ వలసి వస్తే ఎప్పటికైనా భారత దేశంలోని ముస్లింలు ముందు వరుసలోఉంటారని తెలిపారు. పాకిస్తాన్ నీచులు చేసిన పిరికి పంద చర్య ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటిపనులు చేస్తే చెప్పుతో కొట్టినట్టు బుద్ధి చెబుతామని తెలిపారు. అనంతరం పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేస్తూ పాకిస్తాన్ పేరు పై పెట్రోల్ పోసి తగల బెట్టారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 30 :–** రాయచోటి పట్టణం కొత్తపల్లె కు చెందిన సచివాలయ వాలంటీర్ సులేమాన్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందారు.బుధవారం సులేమాన్ కుటుంబాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.అతని మృతిపై సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంభానికి తోడుగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి భరోసానిచ్చారు.వైఎస్ఆర్ సిపి నాయకుడు ఆర్షద్ ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డిరాయచోటి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు ఆర్షద్ మెదడు కు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. బుధవారం రాయచోటి పట్టణం లో ఆర్షద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్య వంతుడవ్వాలని ఆకాంక్షించారు.పెయింట్ షాప్ ఓనర్ మహమ్మద్ అలీ మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి రాయచోటి పట్టణం నాజ్ హాల్ సమీపంలో పెయింట్ షాప్ ఓనర్ మహమ్మద్ అలీ మృతి చెందారు. మహమ్మద్ అలీ భౌతిక కాయాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు.అతని మృతిపట్ల సంతాపం తెలిపి,వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష, షబ్బీర్, రౌనక్, కొలిమి చాన్ బాష,రియాజర్ రెహమాన్,పట్టణ అధ్యక్షుడు నవాజ్,నవరంగ్ నిస్సార్, అబుజర్, యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ చైతన్య జ్వాల శ్రీ శ్రీ



**పాలకొల్లు ఏప్రిల్ 30:–**స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి) కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యం లో 30 –04 –2025 న మహా కవి శ్రీ శ్రీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముందుగా శ్రీ శ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ మాట్లాడుతూ శ్రీ శ్రీ కవిత్వం సమాజ హృదయాంతరాళాలను కదిలించే చైతన్య జ్వాలని పేర్కొన్నారు .అయన మట్టి మనుషుల పక్షాన నిలిచి అక్షరాయుధం తో పోరాడిన మహనీయుడన్నారు.జంతు శాస్త్ర విభాగాధిపతి డా యం రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ శ్రీ కార్మికుల కర్షకుల పక్షాన నిలిచి సమాజాభ్యుదయానికి బాటలు వేశారని,బూర్జువా వ్యవస్థను కూకటి వేళ్ళతో కదిలించి వేసి శ్రామిక సమాజం వెల్లివిరియాలని,శ్రమైక జీవన సౌందర్యంతో సమాజం సుందరంగా తయారౌతుందన్నారు.తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి మాట్లాడుతూ శ్రీ శ్రీ అంతర్జాతీయ కవి అని మొదట సంప్రదాయవాదిగా కొనసాగినా తదనాతరం భావ కవిగా,విప్లవ కవిగా ,అభ్యుదయ కవిగా పరిణితి చెంది ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి పేరు పొందారన్నారు.శ్రీశ్రీ మాట అక్షరమై ప్రతిధ్వనించిచేరాతల్లో ప్రతిఫలించి సమ సమాజవాదిగా, పీడిత పక్షపాత ప్రతినిధిగా, జ్వలించే క్రాంతదర్శి గా, నవతర మార్గదర్శి గా నిలిచారన్నారు.ఈ కార్యక్రమం లో ఇంగ్లీష్ విభాగాధిపతి యన్ వి డి దినకరన్,అర్థశాస్త్ర విభాగాధిపతి డా సి హెచ్ ఉషారాణి ,అధ్యాపకులు డా వి విజయలక్ష్మి ,రామలక్ష్మి ,చేబ్రోలు రవికుమార్,శ్రీ దేవి ,రమేష్ కుమార్ ,శివకృష్ణ,మన్మధరావు ,జ్యోత్స్న,హెప్సిబా ,ఉమా శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు

- ఆర్డీటీకి ఎఫ్.సిఆర్ఏ రెన్యూవల్ గురించి చర్చించిన నాయకులు
- ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరిన నాయకులు
- ఆర్డీటీ కోసం నా వంతు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం ఏప్రిల్ 30:–** సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. మంగళవారం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఉన్న ఎమ్మెల్యేని కలిసి ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం కారణంగా జరుగుతున్న నష్టాన్ని వారు వివరించారు. సేవ్ ఆర్డీటీ కన్వీనర్ షకీల్ షఫీతో పాటు వైసీపీ, సీపీఎం ఇతర పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ పేరుతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ వేశామని షకీల్ షఫీ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ వివరించారు. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగిపోతే ఈ ప్రభావం కొన్ని వేల మందిపై ఉంటుందని అందుకే ఎన్డీఏ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఎమ్మెల్యేలంతా ఈ విషయం మీద మాట్లాడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పరిస్థితిని తెలియజేస్తామన్నారు. మే2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని ఈ సమయంలో ముఖ్యమంత్రి ద్వారా ఆర్డీటీ గురించి చెబుతామన్నారు. ఒకవేళ ప్రధాని పర్యటనలో అది కుదరకపోతే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ద్వారా కేంద్రం దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఆర్డీటీ కోసం నా వంతు ప్రయత్నం కచ్చితంగా ఉంటుందని ఇందుకోసం ఢిల్లీ వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, కార్పొరేటర్ గౌస్ బెగ్, డిస్కవరీ అనిల్ కుమార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, తెలుగుయువత ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, టీడీపీ నాయకులు ఇసాక్, సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం అప్పన్నకు టీటీడీ చైర్మన్ పట్టువస్త్రాల సమర్పణ

**విశాఖపట్నం ఏప్రిల్ 30:–** ప్రముఖ పుణ్యక్షేత్రమైన విశాఖపట్నం సమీపంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి(అప్పన్న) టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు.టీటీడీ 1996వ సంవత్సరం నుంచి టీటీడీ తరుపున శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. దేశంలోని అన్ని నరసింహస్వామి క్షేత్రాల్లో సింహాచలం అతి ప్రాచీనమైనదని, స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు.సింహగిరిపై కొలువైన సింహాద్రి అప్పన్న చందనోత్సవం వేకువజామున వైభవంగా ప్రారంభమైంది. సింహాచలం అప్పన్న విగ్రహం ఏడాది పొడవునా చందనంతో కప్పి ఉంటుంది. సంవత్సరంలో 12 గంటలు మాత్రమే చందనం పూత లేకుండా స్వామివారు దర్శనమిస్తారు. పవిత్రమైన అక్షయతృతీయ రోజున స్వామివారి విగ్రహానికి చందనం పూత తొలగించి తిరిగి పూస్తారు. చందన యాత్ర లేదా చందనోత్సవం పేరిట ప్రతి ఏటా వైశాఖమాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారి తరఫున టీటీడీ చైర్మన్ పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జ్ శ్రీ గురు రాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు



# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ది కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికులు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు.



ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తి పోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మి కోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

## సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

**• కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్**

**కొత్తగూడెం,ఏప్రిల్30:** మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఊరువది..ఉపాధికోసం పరుగు

**• పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం**

**• హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ**





**విజయనగరం,ఏప్రిల్30:** విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

## వ్యసనం అనర్థ హేతువు
## (ఆధ్యాత్మిక చింతన )



తిరుమల,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తాని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.

# గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**• అన్నమయ్య జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి..డి సురేష్**

**రాయచోటి 30 :-** అన్నమయ్య జిల్లా పరిదిలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాలలు రాయచోటి, టి.సుండుపల్లి, పీలేరు, తంబలపల్లి మదనపల్లి నందు కలవు.శ్రీ యుత కార్యదర్శి, గిరిజన గురుకులం, తాడేపల్లి గుంటూరు జిల్లా వారి ఆదేశానుసారం మే నెల ఒకటవ తారీకు నుండి మే నెల 20 వరకు ప్రవేశ తరగతి 3వ తరగతికి మరియు మిగతా తరగతులు గల బ్యాక్ లాగ్ కాళీలను నింపుటకు ధరఖాస్థులు స్వీకరించడం జరుగుచున్నది. దిగువ తెలిపిన కాళీలను బర్తీ చేయబడును.ప్రవేశ తరగతి : 3వతరగతి ఎస్.సి - 04, ఎస్.టి - 32, బిసి - 02, ఒసి - 01, ఏఈక్యూ -01 మొత్తం సీట్లు : 40 బ్యాక్ లాగ్ ఖాళీలను ఎస్టి విద్యార్థులకు మాత్రమే అవకాశం కలదు. వివరాలకు క్రింద తెలియపరిచిన ఆయా పాఠశాలలకు సంబందించిన ప్రదనా చార్యులు మొబైల్ నెంబర్లకు సంప్రదించవలెను.పాఠశాల పేరు, సెల్ నెంబరు . ఏపీ టీ డ బ్ల్యూ .స్కూల్ బాయ్స్, సుండుపల్లె - 9441146908, 9866624837. ఏపీ టిడబ్ల్యూ .స్కూల్ బాయ్స్, రాయ చోటి -9963589311, 8142585783, 9676293501. ఏపీ టీ డబ్ల్యూ .స్కూల్ బాయ్స్, పీలేరు - 9441494161, 9505336767.ఏపీ టిడబ్ల్యూ .స్కూల్ బాయ్స్, తంబల్ల పల్లి - 9490 601554, 9000242717.ఏపీ టీ డబ్ల్యూ .స్కూల్ బాయ్స్, మదనపల్లి - 949 06015 54, 8985460085.కావున జిల్లాలోని ఆయా ప్రదేశాలకు దగ్గరగా ఉన్న ప్రజలు ఉపయో గించు కోవ లెనని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి,అన్నమయ్యజిల్లాడి.సురేష్ వారు ఒక ప్రకటనలో తెలిపారు

# ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

**• 83 మంది విద్యార్థులు గైరహాజరు**



**రాజంపేట ఏప్రిల్ 30 :-** 2025 -26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి ఈరోజు రాజంపేట లో నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రాజంపేట ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాల, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. రాజంపేట పాలిసెట్ కోఆర్డినేటర్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.సుధాకర్ ఆధ్వర్యంలో ఇన్విజిలేటర్లు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి రోల్ నెంబర్ ప్రకారం గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టారు. ఉదయం 11 గంటలకు ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు అందజేసి పరీక్షను ప్రారంభించి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 975 మంది హాజరు కావాల్సి ఉండగా 892 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. 82 మంది విద్యార్థులు గైరహాజరు అయ్యారు. పాలీసెట్ జరుగుతున్న పరీక్షా కేంద్రాలను రాజంపేట తాసిల్దార్ పీరు మున్ని, రాజంపేట మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు లు ఆకస్మికంగా తనిఖీ చేసి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అదేవిధంగా అబ్జర్వర్ వేళాయుదాచారి, ఫ్లయింగ్ స్క్వాడ్ తాసిల్దార్ శ్రీనివాసులు, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మన్నూరు సిఐ కులాయప్ప వారి సిబ్బందితో పాలిసెట్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. ఉదయం 11:30 గంటలకు ప్రభుత్వ పా లిటెక్నిక్ కళాశాల, అన్నమాచార్య ఇంజనీరింగ్, కళాశాలలను సందర్శించి పాలీసెట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు

# గ్రామీణ ప్రాంతాల్లో బాలల బాలికల హక్కులపైన అవగాహన కల్పించాలి

**• వేముల మండల ఎం.పీ.డీ.ఓ లోకేష్ కుమార్**

**• వేములలో "కిషోరి వికాసం" మండల స్థాయి కన్వెర్జెన్సీ సమావేశం నిర్వహణ**



**వేముల ఏప్రిల్ 30: -**వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో బాలల బాలికల హక్కుల పైన అవగాహన కల్పించాలని,బాల్య వివాహాల జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలనివేముల మండల ఎం.పీ.డీ.ఓ లోకేష్ కుమార్. బుధవారం ఉదయం వేముల మండల కేంద్రంలోని స్థానిక వేముల మండలం స్థానిక మండల ప్రజా పరిషత్ సభాభవన్ నందు కిషోరి వికాసం మండల స్థాయి కన్వెర్జెన్సీ సమావేశంను నిర్వహించగా ఈ కార్యక్రమానికి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి లోకేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అందులో భాగంగా ఎంపీడీవో మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. కిషోరి వికాసం కార్యక్రమంలో కౌమార దశలో ఉన్న బాలికల హక్కుల రక్షణ కోసం,విద్యకు మద్దతు ఇవ్వడం,పరస్పరం సాధికారత, మంచి ఆరోగ్యం పోషకాలపైన అవగాహనా కల్పించడం,లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పైన అవగాహనా భద్రత మరియు రక్షణ సామాజిక అంశాలపైన శిక్షణ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో బాల కార్మికులు బాల్య వివాహాలు నిర్మూలన మూఢనమ్మకాలు సామజిక సమస్యల పైన అవగాహన కల్పించడం జరుగుతుంది ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు సామాజిక రక్షణ పథకాలు పై బాలలకు తెలియజేయడం జరుగుతుందని వివరించారు.గ్రామీణ ప్రాంతాలలో కౌమార దశలో ఉన్న బాలికల గ్రూపులను ఏర్పాటు చేయడం క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం సంస్థపరమైన అవగాహనా గ్రామ సమాఖ్య అసిస్టెంట్ సహకరిస్తారన్నారు.గ్రామస్థాయి కమిటీ బాధ్యత మరియు శిక్షణ అవగాహన కార్యక్రమాలు అమలు మరియు పర్యవేక్షణ చేస్తుందని సూచించారు గ్రామస్థాయి కమిటీ లో మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ ఏఎన్ఎం ఆశ హెల్త్ వర్కర్ గ్రామ సమాఖ్య అసిస్టెంట్ కమిటీలో సభ్యులుగా ఉంటూ కౌమార దశలో ఉన్న బాలికలకు ఎదురయ్యే సమస్యలు, పరిష్కారం మార్గాలపైన చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో కిషోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికలకు సాధికారత కల్పించడం వారి భవిష్యత్తుకు శిక్షణకు ఉపయోగపడే సమాచారాన్ని అందజేయడం ఆరోగ్య సూత్రాలను తెలియజేయడం లింగ అసమానతలను పరిష్కరించడం కోసం గ్రామ కమిటీ కృషి చేయాలన్నారు సమాజం లో బాలికలను గౌరవంగా రక్షించడం అందరి బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. ఈ.ఓ ఆర్డీ పద్మావతి, వేముల మండలం పోలీస్ శాఖ,పంచాయతీరాజ్, గ్రామీణ శాఖ,ఐసిడిఎస్,డి.ఆర్.డి.ఏ సచివాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యంతోనే ముగ్గురు భవన నిర్మాణ కార్మికుల దుర్మరణం

**• ఒక్కొక్కరికి రూ 5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి • సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం డిమాండ్**



**తిరుపతి ఏప్రిల్ 30:-** మంగళం సమీపంలోని తుడా క్వార్టర్స్ వద్ద అక్రమంగా భవన నిర్మాణం జరుగుతున్నా నగరపాలక సంస్థ, తుడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగానే ముగ్గురు భవన నిర్మాణ కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం, ఐఎఫ్టీయు తిరుపతి నగర కన్వీనర్ పి.లోకేష్ లు విమర్శించారు. జి౦3 కి అనుమతి తీసుకుని ఐదు అంతస్తుల భవనం కడుతున్నా సంబంధిత శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. వారు ఈ అక్రమ నిర్మాణాన్ని గుర్తించి స్పందించి ఉంటే భవన నిర్మాణ కార్మికులు మేస్త్రి శ్రీనివాసులు, కుంచాల శ్రీనివాసులు, తన్నీరు వసంత్ ప్రాణాలకు కోల్పోయేవారు కాదని తెలిపారు. భవన నిర్మాణ సమయంలో కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన కనీస చర్యలు ఏవి ఇక్కడ కనిపించడం లేదని అన్నారు. మృతి చెందిన కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల నష్టపరిహారం చెల్లించాలని, అక్రమ నిర్మాణాన్ని పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, భవన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులోనైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# రేషన్ కార్డు ఉన్నవారికి ఈ కేవైసీ తప్పనిసరి: తహసిల్దార్ పీరు మున్ని



**రాజంపేట ఏప్రిల్ 30:-** రాజంపేట మండలం, పట్టణంలో నివసిస్తూ రేషన్ కార్డులు కలిగిన వారందరూఈ కేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ పీరు ముని తెలిపారు. రాజంపేట పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక మైకు ద్వారా ఈ కేవైసీ చేయించుకోవాలని ప్రచారం చేయించి ప్రజలకు అవగాహన కల్పించారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో రాజంపేట మండలం బోయినపల్లి చౌక దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న ఈ కేవైసీ ని పరిశీలించి డీలర్ దొంతు వెంకటలక్ష్మిని వివరాల్ అడిగి తెలుసుకున్నారు. మీ షాపు పరిధిలో ఎంతమంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉన్నారని, ఇప్పటివరకు ఎంతమంది చేయించుకున్నారని ఇంకా ఎంతమంది చేయించుకోవాలని డీలర్ను వివరాలు అడిగారు. ప్రతి చౌక దుకాణ పరిధిలో కొంతమంది ఈ కేవైసీ చేయించుకొని వారు ఉన్నారని అటువంటి వారి పేర్లను సంబంధిత రేషన్ షాపు డీలర్లకు లిస్టు పంపామని తెలిపారు. ఎవరైతే ఈ కేవైసీ చేయించుకోలేదు వారందరూ రేషన్ షాపు వద్దకు వెళ్లి డీలర్ వద్ద ఈ కేవైసీ చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాఘవ, గ్రామ సేవకుడు సర్వేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# శాశ్వత తాగునీటి సమస్యల పరిష్కార కోసం రూ 1.20 కోట్లు నిధులు మంజూరు

**• మండల సమావేశంలో ఎంపీడీవో వరప్రసాద్ వెల్లడి**

**రాజంపేట ఏప్రిల్ 30:-** రాజంపేట మండలంలో ని 25 పంచాయతీల్లో నెలకొన్నటువంటి తాగునీటి సమస్యల పరిష్కారం కోసం డి ఎం ఎస్ ఓ ద్వారా రూ కోటి 20 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ వెంకటనారాయణ గైరహాజరు కాగా ఉప ఎంపీపీ అక్కినాగరత్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని శేషమాంబ పురం గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు పూర్తి చేసి ఆ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి రూ 5 లక్షలు చొప్పున తాగునీటి సమస్యలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. మండలానికి 78 పశువుల నీటితోట్లు మంజూరయ్యాయని ఇప్పటివరకు వాటిలో 60 నీటితోట్లను పూర్తి చేశామని చెప్పారు. పశుగ్రాసం పెంచుకునే రైతులకు రాజంపేట మండలానికి సంబంధించి 350 ఎకరాల్లో పశుగ్రాసం పెంచాలని లక్ష్యం ఇచ్చారని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఎవరైనా పశుగ్రాసం పెంచుకుంటే ఒక యూనిట్ కు రూ 32 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని. ఊటుకూరులో కొత్తగా ఆధార్ సెంటర్ ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యా, వైద్యం, ఉపాధి హామీ పనుల ప్రగతిపై చర్చించారు. గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యలు పారిశుద్ధ్యం , అంటు వ్యాధులు ప్రబలకుండా సర్పంచులు కార్యదర్శులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి హరిప్రసాద్ రెడ్డి, ఏవో బాల మునిస్వామి లతోపాటుమండలంలోని ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు కార్యదర్శులతో పాటు అన్ని శాఖల అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**పత్తికొండ ఏప్రిల్ 30:-** పత్తికొండ తుగ్గలి మండలాల్లో జరిగిన వివిధ వివాహ వేడుకల కార్యక్రమాల్లో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కోడుమూరు మండలం బురాన్ రెడ్డి సంజీవరెడ్డి కుమారుడు వివాహానికి కోడుమూరు స్నేహ వినాయక కళ్యాణ మండపంలో,మద్దికేర మండలం అగ్రహారం ఎంపీటీసీ రేవన్న కుమార్తె వివాహానికి ఆదోని డానిష్ ఫంక్షన్ హాల్లో,తుగ్గలి మండలం రాంపురం వైఎస్ఆర్ పార్టీ నాయకులు గోవిందరాజులు కుమార్తె వివాహానికి పత్తికొండ మండలం అటికెలగుండు గ్రామంలో,పత్తికొండ పట్టణం మద్దిగేరి హసీనా కుమారుడు వివాహానికి వారి స్వగృహంలో మద్దికెర మండలం బసినేపల్లి గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు శివప్ప కుమార్తె వివాహానికి పత్తికొండ కేజియన్ ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఉప్పర్లపల్లి మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ తుగ్గలి విజయలక్ష్మి కీ.శే వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు తుగ్గలి ప్రహల్లాదరెడ్డి మనవరాలు నామకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఐడియల్ గ్లోబల్ స్కూల్ నిజమైతున్ అమన్ గర్ల్స్ మదర్స అన్యూవెల్స్ డే



**కడప ఏప్రిల్ 30 :-**కడప నగరం లోని కాగితాల పెంటలో గల కింగ్ ప్యాలెస్ లో ఐడియల్ గ్లోబల్ స్కూల్, జమైతుల్ అమన్ గర్ల్స్ మదర్సా అన్యువల్ డే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి పాల్గొన్నారు. అనంతరం ఐడియా గ్లోబల్ స్కూల్ జమైతుల్ అమన్ గర్ల్స్ మదరస నందు చదివిన వారికి మంచి మార్క్ వచ్చిన వారికీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి చే బహుమతులు అందజేయడం జరిగింది, అలాగే విద్యార్థితో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలిసారిగా ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సులు

**- శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ మాసాపేట**

**రాయచోటి ఏప్రిల్ 30:-** బోధన కోసం ప్రసిద్ధ విద్యా సంస్థ రిసోనెన్స్ తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో అవగాహన కల్పించేందుకు ప్లీజ్ ఫైనాన్స్ డైరెక్టర్ మిస్టర్ రాహుల్ (IIT కాన్పూర్) మరియు వారి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో ఐఐటీ, నీట్ పరీక్షల ప్రాముఖ్యత, విద్యార్థుల భవిష్యత్తుపై ఈ కోర్సుల ప్రభావం తదితర అంశాలపై వివరణాత్మకంగా వివరించారు. 2025%-%2026 విద్యా సంవత్సరంనుండి శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇన్సూరెన్స్ పద్ధతిలో ఐఐటీ మరియు నీట్ ఫౌండేషన్ కోర్సులు బోధించబడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ హీరా రాజ్పుత్ పాల్గొని తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ఈ కోర్సుల ప్రయోజనాలపై సూచనలు అందించారు. స్కూల్ హెడ్మాస్టర్ కె.వి. త్యాగరాజన్ ఈ విషయాన్ని ఓ ప్రకటనలో వెల్లడించారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# జైలర్-2లో రజనీతో బాలయ్య

**- కోలీవుడ్‌లో తాజా చర్చ**



రజనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

# రజనీ సార్ ..సలహాలు పాటిస్తున్నా...

**● విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య**

విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజినీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయి. అవే



నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ- గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్. ఆయన చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా..

**● శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత**

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.






# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

**● గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్**

భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ఫ్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపురన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ- శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూసుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది. ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు కొల్లగొడుతున్నాడు. అందులోనూ తక్కువ బడ్జెట్ చిత్రాలే కాసుల వర్షం కురిపిస్తున్నాయి. లూసిఫర్ 2 సుమారు రూ. 150 కోట్లు ఖర్చుపెట్టగా తెచ్చింది రూ. 260 కోట్లే. కానీ తుడరుమ్ పై రూ.30 కోట్లలోపే బడ్జెట్ కేటాయించగా రూ. 100 క్లబ్‌లోకి చేరింది. ఈ లెక్కన చూస్తే తుడరుమ్ మెరుగైన లాభాల్ని చూసింది. ఇక తెలుగులో కూడా బ్రేక్ ఇవెన్ అయింది.



# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తుంచిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు

నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656